ఈనాడు తూర్పుగోదావరి

సోమవారం 28 ఆగస్టు 2017 .. 16 పేజీలు



కాకినాడలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన డ్వాక్రా సంఘాల సమావేశం సందర్భంగా చంద్రబాబును గజమాలతో సత్కరిస్తున్న పొదుపు సంఘాల మహిళలు

నన్ను చూసి ఓటేయండి

- అభివృద్ధి కోరుకునే వారు ఆలోచించాలి
- పోలింగ్ రోజు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు
- జగన్నాథపురం రోడ్‌షోలో చంద్రబాబు పిలుపు
- ఇతరులు వస్తే ఆకర్షణీయ నగరం దెబ్బతింటుందని ఆందోళన



ఈనాడు-కాకినాడ

ప్రజలు తనకోసం రెండు గంటలు ఆలోచిస్తే వారి కోసం నిరంతరం ఆలోచించి అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక నేతల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా తనను చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాకినాడ నగరపాలక ఎన్నికల్లో ఆదివారం ప్రచారం ముగింపు సందర్భంగా నిర్వహించిన ప్రచారంతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకినాడలో మూడు పర్యాయాలు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తాము కాకినాడలో రూ. 150 కోట్లతో మూడో వంతెన నిర్మిస్తామన్నారు. రహదారుల విస్తరణ, తాగునీటికి భారీగా నిధులు కేటాయించినట్లు వివరించారు. అభివృద్ధిని కాంక్షించే వారు సైకిల్, కమలం గుర్తులకు ఓటేయాలని కోరారు. ప్రజలు దూరదృష్టితో వ్యవహరించాలన్నారు. విశాఖతో పోటీగా కాకినాడ అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతంలో పెట్టుబడులు రావడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు ఇచ్చే నగరంగా కాకినాడ (మిగతా 7లో)



జగన్నాథపురంలో తెదేపా నిర్వహించిన రోడ్‌షోకు తరలి వచ్చిన జనం (అంతరచిత్రం) అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అభివృద్ధిని నాకొదిలేయండి



- కాకినాడ నగర ఎమ్మెల్యే భూకబ్జాలకు బుద్ధి చెప్పండి
- వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి పిలుపు

కాకినాడ డెయిరీఫాం కూడలిలో ప్రసంగిస్తున్న వైకాపా అధ్యక్షుడు జగన్

వివరాలు 7లో

ప్రచారం ముగిసింది

కాకినాడ నగర పాలక ఎన్నికల పోలింగ్ రేపు • ఓటర్ల ప్రసన్నంలో నేతలు, అభ్యర్థుల నిమగ్నం

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈనెల 17 నుంచి 10 రోజుల పాటు ప్రచార పర్వం ఉద్ధృతంగా సాగింది. 48 డివిజన్లలో ఎక్కడ చూసినా మైకుల హోరు వినిపించింది. ఆదివారం సాయంత్రం అయిదు గంటలతో మైకులు మూగబోయాయి. చివరి రెండు రోజులు ప్రచారంలో ప్రధాన పార్టీల ముఖ్య నేతలు పోటీ పడ్డారు. తెదేపా తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైకాపా అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ చివరి రోజు ప్రచారం నిర్వహించారు. ఇక భాజపా, కాంగ్రెస్‌ల నుంచి ఆయా పార్టీల అధ్యక్షులు ప్రచారంలో పాల్గొన్నారు. నగరపాలక ఎన్నికల పోలింగ్ ఈనెల 29వ తేదీన జరగనుంది.



కాంగ్రెస్ ప్రచారంలో మోటార్ సైకిల్‌పై పాల్గొన్న ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

ప్రలోభాల బాట

ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంపై దృష్టి నిలిపారు. ఆదివారంతో ప్రచారం ముగియడంతో ఎన్నికలకు ఇంకా ఒకరోజు మిగిలింది. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఆయా పార్టీల నాయకులు భారీగా నజరానాలు అందిస్తున్నారు. ఓటుకు రూ. రెండు వేల నుంచి రూ. అయిదు వేల వరకు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిసింది. గుట్టుచప్పుడు కాకుండా పంపకాలు జరిగిపోతున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నుంచి మంగళవారం వరకు కాకినాడకు అయిదు కిలోమీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

క్షణక్షణం ఉత్కంఠ

- ముద్రగడ పాదయాత్రతో తీవ్ర ఉద్రిక్తత
- పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట
- పలుచోట్ల మద్దతుదారుల నిరసనలు
- అర్ధరాత్రి కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు పద్మనాభం తరలింపు

ఈనాడు, రాజమహేంద్రవరం

కాపులను బీసీల్లో చేర్చాలన్న డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆదివారం ఆకస్మికంగా ప్రారంభించిన పాదయాత్ర తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాకినాడ నగరపాలక ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, వైకాపా అధినేత (మిగతా 7లో)



పాదయాత్రలో పాల్గొన్న ముద్రగడ పద్మనాభం



ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌లో ముద్రగడ, ఐకాస నేతలు



రామవరం కూడలి వద్ద ఆదివారం రాత్రి జాతీయ రహదారిపై బైఠాయించిన ముద్రగడ మద్దతుదారులు

నేడు ఎస్టీ శాసనసభా కమిటీ పర్యటన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై ఏర్పాటైన శాసన సభా కమిటీ సోమవారం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించనుంది. కమిటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు నేతృత్వంలోని సభ్యులు ఎమ్మెల్సీలు బాలసుబ్రహ్మణ్యం, రత్నాబాయి, ఎమ్మెల్యేలు బి. చిరంజీవులు, కె. సూర్యనాగసన్యాసిరాజు, జి. వీరాంజనేయులు, బి. ప్రసాద్, కె. అప్పలనాయుడు, జి. ఈశ్వరి, పి. పుష్పశ్రీవాణి, వి. రాజేశ్వరి పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు ఈ కమిటీ రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు రంపచోడవరం డివిజన్ చేరుకుని నరసాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించనుంది. ఉదయం 10.30 గంటలకు రంపచోడవరంలోని యువజన శిక్షణ కేంద్రం, 10.45 గంటలకు ఎస్టీ గురుకుల కళాశాలను పరిశీలించి, అనంతరం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉదయం 11.30 నుంచి 1.30 గంటల వరకూ వివిధ సంస్థలు, సంఘాలు, ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలను ఈ కమిటీ స్వీకరిస్తుంది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి అక్కడే అధికారులతో కమిటీ సమీక్ష నిర్వహించిన అనంతరం సాయంత్రం విజయవాడ వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

సెప్టెంబరు 2న వాలీబాల్ ఎంపికలు

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: జిల్లా వాలీబాల్ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబరు 2న మధ్యాహ్నం 2గంటలకు అమలాపురం గ్రామీణం వన్నె చింతలపూడి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘం కార్యదర్శి యార్లగడ్డ బంగార్రాజు తెలిపారు. 1-1-2002 తర్వాత పుట్టిన క్రీడాకారులు హాజరుకావాలని, ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు వచ్చేనెల 23 నుంచి 26వరకు జిల్లాలోని కొమరగిరిపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు కె. గణేశ్వరరావును 7780568160 నంబరులో సంప్రదించాలని సూచించారు.

క్రీడాకారులకు నిత్య వ్యాయామం అవసరం


మాట్లాడుతున్న ఆప్కో డైరెక్టర్, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పన వీర్రాజు

పెద్దాపురం, న్యూస్‌టుడే: క్రీడాకారులకు రోజూ వ్యాయామం ఉండాలని, అప్పుడే ఏ క్రీడలోనైనా అద్భుతంగా రాణించగలరని ఆప్కో డైరెక్టర్, జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పన వీర్రాజు పేర్కొన్నారు. పెద్దాపురం పట్టణం నువ్వుల గుంటవీధిలోని లక్కీ హేట్స్‌లో ఆదివారం జిల్లా చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ చదరంగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీర్రాజు మాట్లాడుతూ చదరంగం ఆట వలన మెదడుకు ఎంతో పదును పెట్టవచ్చన్నారు. దీంతో పాటు నిత్యం వ్యాయామం చేయాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కుమార్, ముప్పన పవన్, లక్కీ హేట్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ సతీష్, రాజేష్, ఈశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. అనంతరం ముప్పన వీర్రాజు చదరంగం ఆడి ఆటను ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 250 మంది చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు.


చదరంగం పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి హాజరైన క్రీడాకారులు

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

పార్ట్ / ఫుల్ టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్ చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు). Cont: 7799406283, 8142203674.

EDUCATION

CERTIFICATION FOR Private Jobs Exams in Nov/Dec, 10th, Inter, ITI, Degree, PG, Polytechnic, B.Tech, M.Tech, Paramedical, Agriculture, Textile Cources. Cont: Abdul Gafhoor, Rjy. Cell: 80999 09697.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

FURNITURE & FURNISHING

FURNITURE FOR SALE

కాకినాడలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న రెస్టారెంట్ ఫర్నీచర్ (కొత్తవి) మరియు కిచెన్ ఎక్విప్‌మెంట్ అమ్మకమునకు కలదు. ✆ 95815 35677.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

MARRIAGE SERVICES

కమ్మవారికి మాత్రమే. సేవాదృక్పథంతో నో ఫీజు, నో కమీషను, నో రిజిస్ట్రేషన్. వధూవరులు కొరకు సంప్రదించండి. చౌదరి మేరేజస్, Rjy/ RL. సం॥ ✆ 94939 54374.

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక: జనహిత మాట్రిమోని ది. 27-8-17 ఆదివారం మధ్యాహ్నం 2 గం॥ నుండి బ్రాహ్మణ అన్నదాన సత్రం, అన్నవరం నందు. ✆ 99494 13661, 77027 24507.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

HOUSE FOR SALE

కాకినాడ, రాయుడుపాలెం, రాజీవ్‌నగర్ రోడ్ నెం.4లో 3 BHK ఇండివిడ్యువల్ E/F డూప్లెక్స్ హౌస్ కార్ స్పేస్ మరియు అన్నిసదుపాయాలతో అద్దెకు కలదు. (ఎంప్లాయీస్‌కు మాత్రమే). @ 97044 59908.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

3 లక్షలకే 111 చ॥గ॥ ఇంటి స్థలం స్వర్ణభూమి హౌసింగ్ - ఆదిత్యనగర్-2లో ఇంజినీరింగ్ కాలేజ్‌లు, కాబోయే 4 లైన్ల ADB రోడ్ దగ్గరలో. సైట్ విజిట్‌కై ✆ 70136 94484.

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", BVC కాలేజ్ ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్లు, 100% లోన్ సౌకర్యం, Spot రిజి॥ కలవు. ✆ 98668 61196.

LEASE/RENT

RJY, దివాన్‌చెరువు కొత్త హైవేకి చేర్చి దాబాలకు గాని, గొడౌన్లకు గాని అనుకూలంగా ఉన్న షెడ్స్ వాటర్, కరెంట్ సౌకర్యాలతో లీజుకు కలవు. Cell: 99496 65045.

REPAIRS

LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.

TO-LET

3BHK, East Facing, 1st Floor, Car Parking, Marble, Raja Rajeswari Nagar, Kontamuru. ✆ 9493779596

COMMERCIAL

రాజమండ్రి, దానవాయిపేట గాంధీపార్కు వీధి, SBI లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీస్ పైన, D.No. 46-7-31లో 1150 Sftతో అన్ని సౌకర్యాలతో కమర్షియల్ ఆఫీస్‌లకు, బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9440 890835.

SECONDS SALE

రన్నింగ్‌లో ఉన్న త్రీ ఫ్లేవర్స్ సోడా మెషిన్, చెరుకు రసం మెషిన్, కోన్ ఐస్‌క్రీమ్ మెషిన్, ఫ్రీజర్, కౌంటర్స్, జిరాక్స్ సంబంధించిన అన్ని మెషిన్స్ విడివిడిగా అమ్మబడును. ✆ 97059 46675, 85006 90725.

JOBS

Wanted Nurses B.Sc/ GNM/ ANM, NES, NASA, Tuni. Cont: 99493 50784.

Part/ Full Time Job Works available for details. Contact: 7995824166, 8309094938.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

WE REQUIRE Store Incharge (MBA Qualification) 2 Senior Accountants. Good Experience & Good Salary. Jain Silk Palace, Nr. Apollo, Main Road, Kkd.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు: 18 to 28 సం॥, సంపాదన 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 90104 42100, 0884 - 6588865.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

RJY MCV బజాజ్ షోరూమ్‌వారి RJY, రావులపాలెం, జగ్గంపేట, మండపేట బ్రాంచిలలో పనిచేయుటకు 1) అకౌంటెంట్స్-4 (Tally must), 2) ఆఫీస్ అసిస్టెంట్స్ (F)-5 గుడ్ లుకింగ్, రైటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, Qul: డిగ్రీ, 3) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-10, 4) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-6, Qua: ఇంటర్/డిగ్రీ, 5) సీనియర్ మెకానిక్స్-4, 6) జూనియర్ మెకానిక్స్-4. Cont: 9.30 am to 6.00 pm. RTC కాంప్లెక్స్ రోడ్, Rjy. ✆ 96527 35544.

రాజమండ్రి, కోరుకొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMలలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

ప్రముఖ స్లిమ్మింగ్ కంపెనీ రాజమండ్రి బ్రాంచి కొరకు సేల్స్ కౌన్సిలర్ కావలెను. మంచి జీతం+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. ✆ 8247207574.

Wanted: 9/8/7/6, తరగతులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రాష్ట్ర సిలబస్‌కు అనుగుణంగా కోర్సుమెటీరియల్, రాయుటకు (E.M/ T.M) ✆ 040 - 23710657/ 8142399997

మెహదీపట్నంలో ఇంటి వద్దనే ఉండి వంట పని, ఇంటి పని చేయుటకు 35 సం॥లోపు ఉన్న బాదరబందీలేని స్త్రీ కావలెను. ఉచిత వసతి, మంచి జీతం ✆ 9010035444/ 9347744723.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

వెంటనే ఉద్యోగం. పవర్ ప్లాంట్, రెడ్డి ల్యాబ్స్, కూల్‌డ్రింక్స్, నికోమెట్, టైల్స్, టెక్స్‌టైల్స్, పేపర్‌మిల్ కం॥లో పర్మినెంట్ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI, డిప్లొమా, ఆల్ ట్రేడ్స్, గార్డ్స్, సూ॥ కావలెను. జీ: 16-26 వేలు, భోజనం, రూం ఫ్రీ, చదువులేనివారికి హెల్పర్స్. సంప్ర: Rjy, ✆ 79935 62898 & 96182 18582.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు టిఫిన్ మాస్టర్లు, బిర్యాని మాస్టర్లు, నాన్‌వెజ్ మాస్టర్లు వెంటనే కావలెను. జీతం + ఉచిత వసతి కల్పించబడును. Cell: 798 166 1687.

ప్లంబింగ్, హార్డ్‌వేర్, పెయింట్స్, టైల్స్ సేల్స్ నందు పనిచేయుటకు అనుభవంగల స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజనం + వసతి ఫ్రీ. ✆ 99488 88883, కాకినాడ.

FACULTY / TEACHERS

WANTED EXPERIENCED High School Teachers for all Subjects. Contact: Akshara School, Razole, Ph: 08862 220375.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాసిటి + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3-59 పై॥
★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3-59 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రైతు బజార్లలో సీసీ కెమెరాల ఏర్పాటు

ప్రత్యేకాధికారి రామచంద్రరావు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రైతు బజార్లలో కార్యకలాపాలు పర్యవేక్షించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన బజార్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆదివారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పనితీరును పరిశీలించారు. రాజమహేంద్రవరంలోని ఆల్కాట్‌తోటలో రెండు, మిగతా 6 రైతుబజార్లలో ఒక్కోదానిలో 4 కెమెరాల చొప్పున ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. కాకినాడలోని ఆర్టీసీ కాంప్లెక్స్ రైతుబజార్‌లో 5, గాంధీనగర్‌లో 4 కెమెరాలు పెట్టనున్నారు. ఒక్కో రైతు బజార్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సుమారు రూ. 50 వేల వరకు ఖర్చు అవుతుందని రైతుబజార్ల ప్రత్యేక అధికారి బి. రామచంద్రరావు తెలిపారు. ఈ నెలాఖరులోగా మిగతా రైతుబజార్లలోనూ సీసీ కెమెరాలు బిగింపు పూర్తవుతుందన్నారు. దీనివల్ల ప్రతి రోజూ జరిగే కార్యకలాపాలు పర్యవేక్షించడంతో పాటు దొంగతనాలను కూడా నిరోధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో ఎప్పటికప్పుడు ధరల సూచికను తెలియజేసే డిజిటల్ బోర్డులను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కాగా రైతుబజార్లలో విక్రయిస్తున్న మహారాష్ట్ర ఉల్లికి మంచి డిమాండ్ ఏర్పడింది. ఆదివారం ఒక్కరోజే గణేష్‌చౌక్ రైతుబజార్‌లో 1.20 టన్నుల ఉల్లిపాయలను విక్రయించారు. మరో 50 బస్తాలు నిల్వ ఉన్నట్లు రామచంద్రరావు వెల్లడించారు. నాణ్యమైన ఉల్లినే విక్రయించాలని ఎస్టేట్ అధికారులకు సూచించినట్లు తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	84-00
రిటైల్ లైవ్	99-00
డ్రెస్డ్	139-00
స్కిన్‌లెస్	163-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	390	63-70 కౌంట్ -	310
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	380	73-80 కౌంట్ -	290
30 కౌంట్ -	450	46-47 కౌంట్ -	370	83-90 కౌంట్ -	270
32 కౌంట్ -	430	50 కౌంట్ -	360	93-100 కౌంట్ -	250
40 కౌంట్ -	410	51-60 కౌంట్ -	330		



ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచిన బాలకృష్ణకు బహుమతి ప్రదానం

ముగిసిన పవర్‌లిఫ్టింగ్ పోటీలు

రాజమహేంద్రవరం నగరం: రాష్ట్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి అడ్డూరి వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన బెంచ్‌ప్రెస్ పవర్ లిఫ్టింగ్ పోటీలు, తూర్పుగోదావరి జిల్లా దేహదారుఢ్య పోటీలు ఆదివారం రాజమహేంద్రవరంలోని శ్రీ గౌతమీ వ్యాయామ కళాశాల ఆవరణలో నిర్వహించారు. బెంచ్‌ప్రెస్ పవర్ లిఫ్టింగ్‌లో ఎనిమిది విభాగాల్లో పోటీలు జరిగాయి. 75 కిలోల విభాగంలో పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఎ.బాలకృష్ణ ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచాడు. ప్రతి విభాగం నుంచి తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందించారు. అనంతరం ఆరు విభాగాల్లో దేహదారుఢ్య పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా డి.వి.వి.సత్యనారాయణ, ఆవాల సత్యనారాయణ వ్యవహరించారు. పోటీలను ఆదిరెడ్డి వాసు, కేశవభట్ల శ్రీనివాస్, నూకల అప్పారావు ప్రారంభించారు. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన పింఛను విధానాన్ని రద్దు చేయాలి

కాకినాడ కలెక్టరేట్: నూతన పింఛను విధానాన్ని సంపూర్ణంగా రద్దు చేయాలని, పాత పింఛను విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 1న విజయవాడలో శాంతియుత మిలీనియం మార్చ్ నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని ఏపీ జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ పి.అశోక్‌బాబు కోరారు. ఆదివారం స్థానిక ఏపీఎన్జీవో భవన్‌లో ఆయన మిలీనియం మార్చ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు విడుదల చేసిన డీఏపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కృపావరం, జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, కార్యదర్శి ఎండీ జియావుద్దీన్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయానికి నేతల తాకిడి

రాజానగరంగ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం ఉదయం 9 గంటలకు ట్రూజెట్ విమానంలో రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకుని రోడ్డు మార్గంలో కాకినాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, పిల్లి సుభాష్‌చంద్రబోష్, మేడపాటి షర్మిలారెడ్డి తదితరులు జగన్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం ప్రత్యేక విమానంలో జగన్ తిరిగి పయనమయ్యారు. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి మధ్యాహ్నం ఉదయం 10.30 గంటలకు స్పైస్ జెట్‌లో విమానాశ్రయానికి చేరుకుని రాజమహేంద్రవరం తరలివెళ్లారు.

చొరవ చూపితే.. కాసులే

- రబ్బరు ఉత్పత్తికి సిద్ధంగా తోటలు
- నిధుల కోసం ఎదురుచూపులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనులు సాగు చేసిన రబ్బరు తోటలు ప్రస్తుతం దిగుబడికి సిద్ధంగా ఉన్నా.. నిధులలేమి కారణంగా నిరుపయోగంగా మారాయి. చేతికి అందివచ్చిన పంట ఎందుకూ పనికిరాకుండా పోతోంది. గిరిజన రైతులు ఏటా రూ.లక్షల్లో ఆదాయం కోల్పోతున్నారు. ఏజెన్సీలోని మారేడుమిల్లి మండలంలో శీతల వాతావరణం ఉంటుంది. దీనితో ఈ ప్రాంతం రబ్బరుతోటల సాగుకు చాలా అనుకూలం. ఈ పరిస్థితులను గమనించిన కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని రబ్బరు బోర్డు ఇక్కడ రబ్బరు తోటల సాగుకు సమాయత్తమైంది. ఐటీడీఏతో కలిసి 1989-90 నుంచి రబ్బరుతోటల సాగును ప్రారంభించింది. మూడు విడతల్లో తోటల సాగును ప్రారంభించారు. తొలి రెండు విడతల్లో సాగు విజయవంతమైనా మూడో విడత, ఐటీడీఏ సొంతంగా ప్రారంభించిన తోటల పెంపకంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. చెట్లు రబ్బరు దిగుబడికి సిద్ధంగా ఉన్నా.. సంబంధిత శిక్షణ, సామగ్రి ఇతర సదుపాయాలు, సౌకర్యాలులేక రైతులు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది.





గిరిజన రైతులు సాగు చేస్తున్న రబ్బరు తోటలు

పాలు సేకరించడానికి అనువుగా పెరిగిన చెట్టు

ఇక్కడ విజయవంతం

1994లో మారేడుమిల్లి మండలం దేవరపల్లిలో సుమారు 125 ఎకరాల్లో చేపట్టారు. సుమారు 35 మంది గిరిజన రైతులకు సంబంధించిన భూముల్లో రబ్బరు తోటలు పెంచారు. రెండో విడతలో భాగంగా వేటుకూరు, పూజారిపాకలు గ్రామాల్లోని రైతులకు సంబంధించిన సుమారు 113 ఎకరాల్లో రబ్బరు తోటల సాగును చేపట్టారు. దీనిలో సుమారు 32 మంది గిరిజన రైతులు లబ్ధి పొందారు. ఏడేళ్ల తర్వాత ఆ చెట్ల నుంచి రబ్బరు పాలను సేకరించడం, వాటిని షీట్లుగా తయారు చేయడం, విక్రయించడం వంటి వాటిలో రబ్బరుబోర్డే శిక్షణ ఇచ్చింది. గిరిజన రైతులను సొసైటీగా ఏర్పాటుచేసి, వారికి అవసరమైన ప్రొసెసింగ్ యూనిట్‌ను నిర్మించారు. గిరిజన రైతులు ఏటా లక్షల రూపాయల్లో ఆదాయాన్ని ఆర్జిస్తూ ఆర్థికంగా అభివృద్ధిలో సాగుతున్నారు. అనంతరం సాగు చేపట్టిన తోటలకు సంబంధించి ఇబ్బందులు ఎదురయ్యాయి.

ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇలా..

2008-09లో అప్పటి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యోగితారాణా మారేడుమిల్లి మండలంతో పాటు, రంపచోడవరం, వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలో రబ్బరుతోటల సాగును ప్రోత్సహించారు. మూడు మండలాల పరిధిలో సుమారు 5,200 ఎకరాల్లో తోటల పెంపకానికి 2,800 మంది గిరిజన రైతులను ఎంపిక చేశారు. అప్పట్లో 5,200 ఎకరాల్లో రబ్బరు తోటలు సాగు చేయగా.. అందులో కేవలం వెయ్యి ఎకరాల్లో తోటలు మాత్రమే దిగుబడి స్థాయికి వచ్చాయి. మిగిలినవి పర్యవేక్షణ లోపంతో పాడయ్యాయి. ఈ సాగుకు రబ్బరుబోర్డుతో సమన్వయం లేకపోవడంతో ఆయా గిరిజన రైతులకు చెట్ల నుంచి పాలను సేకరించడం, వాటిని షీట్లుగా తయారు చేయడం వంటి వాటిలో శిక్షణ పొందలేకపోయారు. ప్రాసెసింగు యూనిట్‌లు, స్టోర్‌రూంలు, యాసిడ్‌లు, రోలర్‌లు, షెడ్డులు వంటి సౌకర్యాలను ఐటీడీఏ కల్పించలేదు. రబ్బరుబోర్డు సహకారం అందించలేదు.

మూడో విడత పథకానిదీ ఇదే పరిస్థితి

రంపచోడవరం ఐటీడీఏ, రబ్బరు బోర్డు సంయుక్తంగా మూడో విడత కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రబ్బరుతోటల సాగులోనూ నిర్లక్ష్యం నెలకొంది. మారేడుమిల్లి మండలంలోని వేటుకూరు పంచాయతీ పరిధిలోని పందిరిమామిడికోటలో 2009లో మూడో విడతలో భాగంగా సుమారు 250 ఎకరాల్లో పరిధిలో రబ్బరు తోటలను పెంచారు. సుమారు 72 మంది గిరిజన రైతులను ఇందులో లబ్ధిదారులను చేశారు. రంపచోడవరం ఐటీడీఏ, రబ్బరు బోర్డు సంయుక్తంగా దీని ఖర్చులు భరించాల్సి ఉంది. ఐటీడీఏ నిధులను మంజూరు చేయకపోవడంతో రబ్బరు వీటి నిర్వహణను వదిలేసింది. ప్రస్తుతం ఈ తోటలు నిరుపయోగంగా ఉన్నాయి.

రైతులకు ప్రయోజనం కలిగేలా చర్యలు

ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా గతంలో చేపట్టిన రబ్బరు తోటలు ప్రస్తుతం దిగుబడిని ఇచ్చే దశకు చేరుకున్నాయి. దీనిపై రబ్బరుబోర్డు అధికారుల సమన్వయంతో రైతులకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు చేపడుతున్నాం. దీనిపై సమగ్ర సర్వే నిర్వహించి, దిగుబడికి వచ్చిన తోటల్లో పాలను సేకరించడం, షీట్లు తయారు చేయడం వంటి పనులకు ప్రోత్సాహాన్ని అందిస్తాం. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాం.

- ఏఎస్ దినేశ్‌కుమార్, పీవో, ఐటీడీఏ, రంపచోడవరం

ఆంధ్రనాట్యాన్ని ప్రోత్సహించేందుకు కృషి: ఎంపీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, కళల ఔన్నత్యాన్ని చాటి చెప్పడానికి ఇటువంటి కళాప్రదర్శనలు దోహదపడతాయని రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ వి.విజయ్‌రామరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కళాప్రియ నృత్యకళాక్షేత్రం, రామకృష్ణ నృత్య కళాక్షేత్రం సంయుక్తంగా ఆనంకళాకేంద్రంలో నిర్వహించిన రెండురోజుల ఆంధ్రనాట్య సదస్సును ఆదివారం ఉదయం విజయ్‌రామరాజు జ్యోతిప్రకాశనంతో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ఆనంద ఆదివారం కార్యక్రమం నిర్వహిస్తూ పిల్లల్లో నిబిడీకృతమైన కళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఎంతో ప్రాచీనమైన ఆంధ్రనాట్య కళ ప్రజలకు మరింతగా చేరువ కావాలని, ఆనంద ఆదివారంలో ప్రదర్శనకు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థి దశ నుంచి చిన్నారులు కళల పట్ల అవగాహన పెంచుకుని ఇష్టమైన వాటిని అభ్యసించాలని తెలిపారు. అనంతరం ఇరు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, నాట్యాచార్యులు సదస్సులో పాల్గొని ఆంధ్ర నాట్య అభివృద్ధిపై చర్చించారు. సాయంత్రం జరిగిన ఆంధ్రనాట్య నర్తన సమాహారంలో కళాకారులు చేసిన ప్రదర్శన అలరించింది. హైదరాబాద్‌కు చెందిన కళాకారులు వి.కుమారి, వి.ఎస్.సంజయ్, ప్రవంతి, స్వర్ణలతలు ఆంధ్రనాట్యంలో సీతా స్వయంవరఘట్టం, తరంగం నృత్యం చేసి ఆకట్టుకున్నారు. సదస్సు ముగింపు వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రనాట్యాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సదస్సు నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. చివరగా ప్రముఖ నర్తకిలు అన్నాబత్తుల లక్ష్మీమంగతాయారు, లీలసాయిలను ఎంపీ చేతులమీదుగా సత్కరించారు. ఆచంట చంద్రశేఖర్, శారదా రామకృష్ణ, పేరిణీ పవన్‌కుమార్, సప్పాదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



కళాకారుల నృత్య ప్రదర్శన

కాకినాడ నగరం


47వ డివిజన్‌లో భాజపా అభ్యర్థి పద్మకు మద్దతుగా ప్రచారం చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, మంత్రులు కామినేని, మాణిక్యాలరావు తదితరులు


39వ డివిజన్‌లో రోడ్‌షో నిర్వహిస్తున్న వైకాపా అభ్యర్థి బాదం మంగారత్నం


9వడివిజన్‌లో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు


20వ డివిజన్‌లో సీపీఎం అభ్యర్థి జిఎస్ఆర్. కృష్ణకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

ష్..గప్ చిప్

ప్రచారం ముగియడంతో నిశ్శబ్దంగా నగరం ✪ పోలింగ్‌కు అభ్యర్థుల సన్నాహం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగిసింది. పది రోజు పాటు సాగిన ప్రచారం ఒక్కసారిగా ముగియడంతో ఎక్కడి మైకులు అక్కడే గప్‌చిప్ అన్నాయి. రోజూ డివిజన్లలోని వీధుల్లో ఒకే శబ్దం.. మంచి అభ్యర్థి ఓటు వేసి గెలిపించండి. మీ సేవకుడిగా ఉంటాను ఆదరించండి.. ప్రధాన పార్టీలు బల పర్చిన అభ్యర్థి దీవించండి.. అంటూ ఒకటే ప్రచారం. దీంతో నగరంలో ఏ వీధి చూసినా ప్రచారంతో కోలాహాలంగా మారింది. ఆయా పార్టీల అభ్యర్థులు కూడా ప్రతీ గడపా తొక్కుతూ ఓట్లు అభ్యర్థించారు. మొత్తం నగరపాలక సంస్థ ఎన్నికల్లో 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మొత్తం 241 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో 121 మంది స్వతంత్ర అభ్యర్థులు. మిగతావారు వివిధ పార్టీల నుంచి బరిలో నిలిచారు. వీరంతా గత పది రోజులుగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల తరపున నాయకులు ప్రచారం చేశారు. వీరంతా ఆదివారం సాయంత్రం 5 గంటల తరువాత వెళ్లిపోయారు. దీంతో నగరం కూడా చాలా వరకూ ఖాళీ అయ్యింది. పెద్ద సంఖ్యలో నేతలు పార్టీల తరపున ప్రచారానికి రావడంతో నగరం సందడిగా మారింది. ఆదివారం రాత్రి నుంచి ప్రధాన పార్టీలైన తెదేపా, వైకాపా కార్యాలయాలు బోసి పోయాయి. మంగళవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహించనున్నారు. దీనికి అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆఖరి రోజూ ఆదివారం అభ్యర్థులు పోటీపోటీగా ప్రచారం నిర్వహించారు.

కాకినాడ నగరం: అభివృద్ధి కావాలంటే తెదేపాకు ఓటేసి మద్దతు తెలపాలని ఉండి ఎమ్మెల్యే శివరామకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 13వ డివిజన్ అభ్యర్థి ఒమ్మి బాలకామేశ్వరరావు(బాలాజీ) తన మద్దతు దార్లతో భారీ మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. సంజయ్‌నగర్, రెవెన్యూ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, సాంబమూర్తినగర్‌లలో బాలాజీ ర్యాలీ నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా, భాజపా పాలనలో కాకినాడ అద్భుత నగరంగా అవతరించబోతోందన్నారు. దేశవ్యాప్తంగా వంద నగరాలలో కాకినాడ ఆకర్షణీయ నగరంగా ఎంపికైందన్నారు. ఆకర్షణీయ అభివృద్ధి పూర్తికావాలన్నా, ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగాలన్నా తెదేపాకు మద్దతు తెలపాలని శివరామకృష్ణ కోరారు.




43వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థి జేడీ పవన్‌కుమార్ తరపున ప్రచారం చేస్తున్న ఎంపీలు మురళీమోహన్, తోట నరసింహం

తెదేపాను గెలిపించండి: తోట, గొల్లపల్లి


35వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి బవులూరి రామకృష్ణ తరపున ఓట్లు అభ్యర్థిస్తున్న బాలకృష్ణ వేషధారి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపాను గెలిపిస్తేనే నగరాభివృద్ధి సాధ్యపడుతుందని కాకినాడ ఎంపీ తోట నరసింహం, రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఆదివారం 28వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థిని సుంకర పావని తరపున వారు ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాయన్నారు. ఇవి సాకారం కావాలంటే నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా, భాజపా అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ నరసింహం, ఎమ్మెల్యే గొల్లపల్లి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, నగర తెదేపా అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పసు పెక్కిన .. స్వ'తంత్రం'..!

నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రచారం పర్వం ముగిసింది. ప్రధాన పార్టీలతోపాటే స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ ప్రచారంలో దూసుకుపోయారు. కొన్ని పార్టీల తరపున టిక్కెట్లు దక్కని అభ్యర్థులు రెబల్స్‌గా బరిలో దిగి వ్యూహాత్మకంగా ప్రచారాన్ని నిర్వహించారు. చివర రెండు రోజులు ప్రచారంలో ఒక అడుగు ముందుకేసి ఏకంగా ఆయా పార్టీల రంగులతో కూడిన జెండాలు, ప్రచార బోర్డులు ఉపయోగించి ప్రచారాన్ని సాగించారు. తెదేపా, వైకాపా, భాజపాల తరపున పలువురు రెబల్స్ బరిలో దిగిన విషయం తెల్సిందే. అధికార తెదేపా రెబల్స్‌లో కొందరు పసుపు రంగు జెండాలపై తమ గుర్తులను ముద్రించి ప్రచారం సాగించారు. ప్రచార బోర్డులను కూడా పసుపు రంగువే వినియోగించారు. దాంతో ఆయా డివిజన్లలో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. భాజపాకు సీట్లు కేటాయించిన డివిజన్లలోనే ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయి.

తెదేపాలోకి వైకాపా రెబల్

సర్పవరం: 49వ డివిజన్‌లో వైకాపా టికెట్ ఆశించి రాక పోవడంతో రెబల్‌గా పోటీకి దిగిన స్వతంత్ర అభ్యర్థి కడియాల కనకలక్ష్మి సీఎం చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. అచ్చంపేటజంక్షన్‌లోని లక్ష్మిపరిణయ కల్యాణ మండపంలో వివిధ కులసంఘాల నాయకులు, మత పెద్దల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రి సమక్షంలో కనకలక్ష్మి, ఆమె భర్త చిన్నబాబులు తెదేపా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు.


డప్పు వాయించి అలరిస్తు న్న మంత్రి జవహర్


వైకాపా జెండాతో చిన్నారి సందడి


బైక్‌పై వైకాపా కార్యకర్తల యువోత్సాహం

దళితులను ఓట్లడిగే అర్హత జగన్‌కు లేదు

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు దనరాశి

కాకినాడ నగరం: దళితులను ఓట్లడిగే అర్హత వైకాపా అధినేత జగన్‌కు లేదని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు దనరాశి శ్యామ్‌సుందర్ అన్నారు. ఆదివారం శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో కాకినాడలో జగన్‌కు వ్యతిరేకంగా మాలమహానాడు కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జగన్ గో బ్యాక్ అంటూ నినాదాలిచ్చారు. దళితుల ఓట్లను ఉపయోగించుకుని ప్రతిపక్షనేతగా ఎదిగిన జగన్ కీలకమైన ఏ పదవినీ వారికి అప్పగించలేదని శ్యామ్‌సుందర్ ఆరోపించారు. ఇప్పుడు నగరపాలక సంస్థ ఎన్నికల్లో దళితుల ఓట్లను దండుకునేందుకు వచ్చావంటూ ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో ఏనాడూ దళిత సమస్యలపై జగన్ మాట్లాడలేదన్నారు. రాజధాని అమరావతిలో అంబేడ్కర్ స్మృతివనాన్ని నిర్మిస్తుంటే అందుకు సహకరించకపోవటం దురదృష్టకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు బత్తిన అచ్చారావు, పోలపల్లి బాబావర్దన్, బొల్లం జాన్‌ప్రసాద్, తూరకపూడి నాగేశ్వరరావు, గొడుగు రమణ తదితరులు పాల్గొన్నారు.


13వ డివిజన్ అభ్యర్థి బాలాజీ తరపున ప్రచారం చేస్తున్న ఫిష్ వెంకట్, ఎమ్మెల్యే శివరామకృష్ణ తదితరులు


పసుపు రంగు బోర్డులతో 29వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి వాసురెడ్డి రాంబాబు ప్రచార వాహనం

కాకినాడ నగరం

ఆర్టీసీ సరకు రవాణా సేవలు ప్రారంభం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ అనుబంధంగా పనిచేసే ఎఎన్ఎల్ సర్వీసు గడువు ముగియడంతో కొత్తగా ఆర్టీసీ కార్గో పార్శిల్ సర్వీసును ఆదివారం నుంచి ప్రారంభించినట్లు ఆర్టీసీ జిల్లా రీజినల్ మేనేజర్ సి.రవికుమార్ తెలిపారు. కాకినాడ డిపోలో ఆదివారం కార్గో పార్శిల్ సర్వీసును రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ, అతి చవకైన, అతి త్వరగా సరకు చేరవేసేందుకు ఆర్టీసీ కార్గోను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌బిఐ మేనేజర్ సిఎన్‌సి.సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ సేవలు బాగుంటాయని, అలాగే పార్సిల్ సేవలు అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్టీసి జిల్లా కార్గో ఏటీఎం ఎ.గోపి, కాకినాడ డిపో మేనేజర్ పి.భాస్కరరావు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ నాయకులకు సర్దిచెబుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ నారాయణ

బీసీలకు న్యాయం చేయాలి

సర్పవరంజంక్షన్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాకినాడ గ్రామీణంలోని లక్ష్మిపరిణయ హాలులో ఆదివారం వివిధ సామాజిక వర్గాలు, మతాలకు చెందిన నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం బయట కొందరు బీసీ నాయకులు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణలను తెదేపాలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని నిలదీశారు. జిల్లాలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ బీసీ సామాజికవర్గానికి జిల్లాలో ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించడం లేదని నిరసన వ్యక్తం చేశారు. మంత్రి, ఎంపీ వారితో చర్చించి ,బీసీలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు.



జగన్నాథపురంలో ప్రచారం చేస్తున్న కోటేశ్వరరావు

'తెదేపాను గెలిపిస్తే అన్నివర్గాలకూ మేలు'

కాకినాడ నగరం: తెదేపాను గెలిపిస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సేవాసంస్థ ఛైర్మన్ జి.కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన జగన్నాథపురంలోని 14, 15, 16, 17 డివిజన్లలో తెదేపా అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. తెదేపాలో సామాన్యులకు కూడా గుర్తింపు ఉంటుందని, అందుకు తానే నిదర్శనమని ఆయన అన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న తనకు తెదేపా రాష్ట్ర కార్పొరేషన్ పదవిని కట్టబెట్టిందని గుర్తు చేశారు. 15వ డివిజన్ నుంచి విభిన్న ప్రతిభావంతుల కోటా కింద అరదాడ శివకు టికెట్ కేటాయించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల అభ్యర్థులు వనమాడి ఉమాశంకర్, అరదాడి శివ, చోడిపిల్లి సత్యప్రసాద్, మల్లాడి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

చవితి సందడి

వలసపాకల: కాకినాడ గ్రామీణంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. విఘ్నేశ్వరాలయాలు, గ్రామాల కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో వైభవంగా గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నారు.

21వ డివిజన్ — సర్వజన సమ్మిళితం..

న్యూస్‌టుడే, బాలాజీ చెరువు

జనాభా :	7,225
పురుషులు :	3,457
మహిళలు :	3,768
ఓటర్లు :	4,663
మహిళలు :	2,254
పురుషులు :	2,409

కాకినాడ 21వ డివిజన్ సర్వజన సమ్మిళితం. ఇక్కడ అన్ని మతాలవారు దాదాపు సమాన సంఖ్యలో ఉన్నారు. నగరంలోనే అత్యధిక జనాభా ఉన్న డివిజన్. ఈ డివిజన్ సీటును బీసీ జనరల్ అభ్యర్థికి కేటాయించారు.

ప్రధాన ప్రాంతాలివి: జె.రామారావు పేట, కోమలి వారి వీధి, కడారి వారి వీధి, మార్కెట్ వీధి, షరీఫ్ వీధి, ఫరీద్ వీధి, ఆకాశపువారి వీధి, నున్నకుప్పల వారి వీధి, సమ్మిద వారి వీధి

ఇదీ ప్రత్యేకత: ఈ డివిజన్‌లో ఉర్దూ పాఠశాల నిర్మాణంలో ఉంది. పద్మశాలీయుల సామాజిక భవన నిర్మాణానికి ఇటీవలే శంకుస్థాపన జరిగింది. శెట్టిబలిజ సామాజిక వర్గ భవనం నిర్మాణంలో ఉంది. ఇక్కడి రామాలయ అభివృద్ధికి అడుగులు పడ్డాయి. ఈ డివిజన్‌లోని పరదేశమ్మ పేటలో ఓ మున్సిపల్ పార్కు ఉంది. ముస్లింలకు ఓ సామాజిక భవనం ఉంది. ఈ ప్రాంతంలో ప్రధాన రహదారి ఇటీవల విశాలంగా నిర్మించారు.

సమకూర్చాల్సినవి: కమేళా వద్ద కొళాయిల నిర్మాణం పూర్తి చేయాలి. ఉప రహదారుల ఎత్తు పెంచాలి. వర్షం వస్తే ముంపే. ఈ ప్రాంతంలో ఓ గ్రంథాలయం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్. మంచినీటి కొరత మరో సమస్య. పైపు లైన్లు నిర్మాణం కారణంగా రోడ్లను తవ్వి వదిలేశారు. సుదీర్ఘ కాలంగా పనులు కొనసాగుతుండడంతో తవ్వి వదిలేసిన గోతుల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



21వ డివిజన్‌లో జె.రామారావు పేట కూడలి

ఆ బాల గో'పాల'ం.. — 22వ డివిజన్



22వ డివిజన్‌లో మార్కెట్

నగరపాలక సంస్థ 22వ డివిజన్‌కు ఓ ప్రత్యేక ఉంది. ఇక్కడ యాదవ సామాజిక వర్గీయులు అధికం. వారిలో అత్యధికులు జీవనాధారం పాల విక్రయం. ఈ డివిజన్‌లో సీటును బీసీ జనరల్ అభ్యర్థికి కేటాయించారు.

జనాభా :	7,039
పురుషులు :	3,490
మహిళలు :	3,549
ఓటర్లు :	3,716
మహిళలు :	1,825
పురుషులు :	1,891

ప్రధాన ప్రాంతాలు: మల్లు వారి వీధి, కూరాకుల వారి వీధి, జోగా వారి వీధి, తిర్లపూడి వారి వీధి, బడే వారి వీధి, చినమార్కెట్ ప్రాంతం

ప్రత్యేకత: ఈ డివిజన్ పాల ఉత్పత్తికి పెట్టింది పేరు. ఇక్కడి ఓట్లూ యాదవులవే అధికం. ఉన్న ఓట్లలో 40 శాతం ఓట్లు ఈ వర్గీయులవే.

సౌకర్యాలు: ఇక్కడ ఓ మసీదుతో పాటు, ఆరు దేవాలయాలు, రెండు చర్చిలు ఉన్నాయి. ఈ డివిజన్‌లో ఉన్న చేపలు, కూరగాయల ఉమ్మడి మార్కెట్ జగన్నాథపురం ప్రాంతానికే ప్రముఖమైనది.

సమస్యలు: ప్రధానమైనది పారిశుద్ధ్యం. ఆవులు, గేదెల సంచారం ఎక్కువ కావడంతో వాటి వ్యర్థాలు రహదారులను అపరిశుభ్రం చేస్తున్నాయి. ఈ ప్రాంతం ముంపు సమస్యను ఎదుర్కొంటోంది. ఈ డివిజన్‌లో పలు ప్రాంతాలలో రహదారి నిర్మాణం పూర్తి స్థాయిలో జరగవలసి ఉంది.

సమకూర్చాల్సినవి: ఇక్కడి యాదవ సామాజిక వర్గీయులు కొద్ది కాలంగా కృష్ణాలయాన్ని నిర్మించవలసిందిగా కోరుతున్నారు. ఉప రహదారులను అభివృద్ధి చేస్తే ముంపు సమస్య ఉండదు. మార్కెట్‌లో మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉంది.

వీనులవిందుగా సంగీత కచేరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధి చెందిన సంగీత సంస్థ శ్రీరామ సమాజం ఆధ్వర్యంలో 123వ గణపతి నవరాత్రి మహోత్సవాలను సూర్యకళామందిరం ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మూడవరోజు ఆదివారం సాయంత్రం 5.30గంటలకు మల్లాది వెంకట నారాయణ శర్మచే శాస్త్రీయ సంగీతం-సంప్రదాయం- పరిరక్షణ అంశంపై సోదాహరణ ప్రసంగం జరిగింది. శాస్త్రీయ సంగీత పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన వివరించారు. అనంతరం రెండవ కార్యక్రమంగా త్యాగరాజ స్వామి ఎనిమిదో తరం వారసులు వెంకట నాగరాజన్‌చే జరిగిన గాత్ర సంగీత కచేరి సంగీత ప్రియులను అలరించింది. త్యాగరాజ కీర్తనలను నాగరాజన్ ఆలపించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. ఈయన గాత్రానికి వయోలిన్‌పై సిహెచ్.రమ్య కిరణ్మయి, మృదంగంపై శశాంకమౌళి చక్కని సహకారం అందించారు. కార్యక్రమంలో రాయవరపు మృత్యుంజయరావు, శ్రీరామ సమాజం అధ్యక్షులు వక్కలంక రామకృష్ణ, వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి వెంకట్రావు, పిఠాపురం వెంకట్రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కీర్తనలు ఆలపిస్తున్న వెంకట నాగరాజన్

వెంకన్న ఆలయానికి విరాళాలు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం కాకినాడకు చెందిన తేతలి వెంకటరమణారెడ్డి దంపతులు రూ.25 వేలు అందించారు. కాట్రేనిపాడుకు చెందిన ఉలిసి శ్రీనివాసరావు దంపతులు సహస్ర రజిత కమల మాలను అందించారు. వీరికి ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నిత్యాన్నదాన పథకానికి ఇప్పటి వరకు రూ.కోటి పైబడి విరాళాలు అందాయన్నారు.



వెంకటరమణరెడ్డి దంపతులకు స్వామి చిత్రపటాన్ని అందిస్తున్న ఈవో

చదువుల తల్లికి దండాలు

బాలాజీ చెరువు సెంటర్(కాకినాడ): కాకినాడ ఇంద్రపాలెంలోని లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సామూహిక సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు సరస్వతి దేవికి పూజలు చేసి, పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.



సరస్వతి పూజలో పాల్గొన్న విద్యార్థులు

వినాయకుడి పందిరిలో విద్యుదాఘాతం

కాకినాడ క్రైం: వినాయకుడి పందిరిలో ఓ విద్యార్థి విద్యుదాఘాతానికి గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. తూరంగి గ్రామ పంచాయతీకి చెందిన బి.సంతోష్(17) ఎమ్ఎస్ఎన్ ఛార్టీస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. స్థానికంగా ఏర్పాటు చేసిన వినాయకుడి పందిరిలో మైక్ సెట్ ఏర్పాటును పర్యవేక్షిస్తూ ఆదివారం సాయంత్రం విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే గుర్తించిన స్థానికులు సంతోష్‌ను కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)కు తరలించారు. బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

విద్యుత్తు తీగలు తగిలి వ్యక్తి మృతి

కిర్లంపూడి: కిర్లంపూడి మండం చిల్లంగి గ్రామానికి చెందిన పిట్టా రాజు(35) ఆదివారం ఉదయం కూలిపనికి నడిచి వెళ్తుండగా జల్లేరు వడ్డు వద్ద విద్యుత్తు తీగలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అత్యవసర చికిత్స నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందినట్లు కిర్లంపూడి హెడ్‌కానిస్టేబుల్ బి.వి. నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... చిల్లంగి గ్రామానికి చెందిన పిట్టా రాజు తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. రోజూ తరహాలోనే జగపతినగరం గ్రామంలో తాపీపని చేసేందుకు బయలుదేరి దగ్గరగా ఉంటుందనే ఉద్దేశంతో జల్లేరు వడ్డు దాటి నడిచి వస్తున్నాడు. కుడిచేయి కిందికి వేలాడుతున్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మరు తీగలకు తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక వస్తున్న తోటి కూలీలు గమనించి అతడిని ప్రత్తిపాడు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు కుటుంబ సభ్యుడు ఎద్దు సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి నారాయణ తెలిపారు.

డిగ్రీ, పీజీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం అధ్యయన కేంద్రం ద్వారా 2017-18 విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీల్లో ప్రవేశాలకు సెప్టెంబర్ 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఆర్.రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు, పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీలతోపాటు ఎంబీఏ, పలు డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు గడువులోగా ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలని తెలిపారు. ఇతర వివరాలకు అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
★ ఆయుష్ (ఉ.9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటొ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

రైతేరాజు

రసాయనిక పురుగు మందులు వాడకుండా సస్యరక్షణ

సేంద్రియ ఎరువులను వాడుతూ రైతుకు అందుబాటులో ఉన్న సహజ సస్యరక్షణ పద్ధతులను కూడా పాటిస్తేనే సేంద్రియ సాగులో సరైన దిగుబడులు సాధించవచ్చని పొదిలి వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు తెలియజేశారు.

వేసవి దుక్కులు: వేసవిలో పొలాన్ని లోతుగా దున్నడం ద్వారా నేలలో వృద్ధి చెందే పురుగుల పెరుగుదలను కొంతవరకు నిరోధించవచ్చు. నిద్రావస్థలో ఉన్న పురుగును బయటపడేలా చేయడం ద్వారా పిట్టలకు ఆహారమయ్యేలా చేయవచ్చు. నేల భౌతిక పరిస్థితులను మార్చడం ద్వారా పంట దిగుబడిని అధికం చేయవచ్చు.

అంతరపంటలు: ఒకే పొలంలో రెండు లేదా మూడు పంటలను పండించడం ద్వారా ఏదేని కారణాల వల్ల ఒక పంట దిగుబడిలో రైతు పొందిన నష్టాన్ని రెండవ పంటలో తగ్గించుకోవచ్చు. జొన్న, కంది అంతరపంటలుగా సాగు చేసుకోవడం ద్వారా జొన్న పంట వెన్ను తొడిగే దశలో పక్షులను ఆకర్షిస్తుంది.

ఎర పంటలు: ముఖ్యమైన పంటకు దగ్గర లోనే పురుగులను ఆకట్టుకోవడానికి బంతి మొక్కలను ఎర పంటగా వేయడం ద్వారా కందిని ఆశించే శనగపచ్చ పురుగును అరికట్టవచ్చు. పురుగును ఆకర్షించడానికి బంతి పూల పంట ఉపయోగపడుతుంది.



చేనులో అమర్చిన పంగల కర్రలు

పంగల కర్రల ఏర్పాటు: పురుగులను తిని నాశనం చేయడంలో పక్షులను ముందుగా మనం చెప్పుకోవాలి. ఎకరాకు పది చొప్పున పక్షులు కూర్చునేందుకు పంగల కర్రలను నాటడం ద్వారా శనగపచ్చ పురుగు లార్వాలను తినేలా చేయవచ్చు. కొయ్య దుంగ కాని పంగల కొయ్యకు మట్టి పాత్రను కట్టి, నీటితో నింపి జొన్న గింజలు కలిపి పక్షులను ఆకట్టుకోవచ్చు.

పశువుల పేడ, మూత్రం వాడకం: పశువుల పేడ, మూత్రం మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా కొంత వరకు పురుగుల అభివృద్ధిని అరికట్టవచ్చు. ఈ మిశ్రమం చల్లినప్పుడు గుడ్లు పెట్టడానికి పురుగులు ఇష్టపడవు. ఈ మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా పురుగు పెరుగుదలను అరికట్టడం మాత్రమే కాకుండా నేలను సారవంతం చేసి పైరు ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ఆశించిన ఫలితాలు రావాలంటే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత ఈ మిశ్రమాన్ని చల్లాలి.

మిరప, వెల్లుల్లి మిశ్రమం వాడకం: మూడు లేదా నాలుగు కిలోల పచ్చి మిరపకాయలను బాగా దంచి 8 లీటర్ల నీళ్లలో కలపాలి. బాగా దంచిన 400-750 గ్రా. ఎల్లిగడ్డలను, 150-200 మి.లీ. కిరోసిన్‌లో వేసి కలపాలి. ఈ రెండింటిని ఒక రాత్రంతా నానబెట్టాలి. ఈ రెండింటిని కలిపిన మిశ్రమాన్ని కర్రతో కలిపి పల్చటి గుడ్డతో వడగట్టాలి. 50-100 గ్రాముల సబ్బు పొడిని మిరప, ఎల్లిగడ్డల ద్రావణంతో కలిపి సిద్ధం చేసుకోవాలి. దీనిని 50-80 లీటర్ల నీటితో కలిపి ఒక ఎకరా పంటపై చల్లడానికి వాడుకోవచ్చు.

–న్యూస్‌టుడే, పొదిలి

అపరాలలో పల్లాకు తెగులు నివారణ

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుందని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.చిట్టిబాబు, డాక్టర్ ఎం.సురేష్‌కుమార్ సూచించారు.



పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)



శ్రీలక్ష్మీ గణపతిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

బిక్కవోలు, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి బి.వి.శివశంకర్ ఆదివారం స్థానిక శ్రీలక్ష్మీ గణపతిని దర్శించుకున్నారు. చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఏటా ఇక్కడ తొమ్మిది రోజుల పాటు వివిధ వ్రతాలు చేస్తారు. దీని కోసం హోమం కూడా ఏర్పాటు చేస్తారు. ఆదివారం త్రిచారుణ మహాసౌర హవనం వ్రతం జరిగింది. రుత్వికులు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వ్రతాన్ని నేత్రదోష, అనారోగ్య నివారణకు చేస్తారని రుత్వికులు తెలిపారు. ప్రత్యేక సూర్యనమస్కారాలు, త్రిచారుణ మహాసౌర హోమాలు జరిపారు. న్యాయమూర్తి స్వామిని దర్శించుకుని ఈ వ్రతం వద్ద కాసేపు కూర్చొని పూజలు చేశారు.

హోమం వద్ద పూజలు చేస్తున్న న్యాయమూర్తి శివశంకర్



వాహనంలో రామేశ్వరం వెళుతూ దివాన్‌చెరువు వద్ద ఆగిన అఘోరాలు

దివాన్‌చెరువులో అఘోరాలు ప్రత్యక్షం

దివాన్‌చెరువు(రాజానగరం), న్యూస్‌టుడే: దివాన్‌చెరువు గ్రామంలో ఆరుగురు అఘోరాలు ప్రత్యక్షమయ్యారు. ఇక్కడి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రాధాకృష్ణాలయం ఆవరణలో శనివారం రాత్రి వారు విశ్రమించారు. ఆదివారం ఉదయం శరీరమంతా భస్మం పూసుకుని ఇక్కడి నుంచి రామేశ్వరం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా రామేశ్వరం వెళ్లేందుకు 15 రోజుల కిందట తాము కాశీలో బయలుదేరామని చెప్పారు. మార్గ మధ్యలో ప్రముఖ దేవాలయాలను దర్శిస్తూ వెళుతున్నట్టు చెప్పారు. తమ వద్దకు వచ్చిన వారిని వారు గోత్రనామాలతో ఆశీర్వదించారు.

అభివృద్ధిని నాకొదిలేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైకాపా అభ్యర్థులకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే కాకినాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని వైకాపా అధినేత, రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో ఆదివారం పాల్గొన్న ఆయన రోడ్‌షోలు నిర్వహించారు. అన్నమ్మఘాటీ, డైయిరీ ఫారం కూడళ్లలో నిర్వహించిన బహిరంగ సభల్లో మాట్లాడారు. కాకినాడలో దోమలపై దండయాత్ర చేసిన సీఎం చంద్రబాబు ఫాగింగ్ యంత్రాల వద్ద ఫొటోలకు ఫోజులు ఇచ్చారు తప్ప, మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయలేదన్నారు. కాకినాడలో కనీసం డంపింగ్ యార్డు కూడా లేదని ఆయనకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాకినాడలో ప్రతిరోజూ 220 మెట్రిక్ టన్నుల చెత్త వస్తున్నా గత మూడేళ్లలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయలేదన్నారు. 700 కిలోమీటర్ల మేర డ్రైనేజీ వ్యవస్థ ఉన్నా భూగర్భ డ్రైనేజీ సంగతి మర్చిపోయారన్నారు. కాకినాడ నగరంలో 17 ప్రాంతాలు ముంపు బారిన పడుతున్నాయని, మురుగునీటి పారుదల వ్యవస్థలను ఏర్పాటు చేయలేకపోయారని అన్నారు. కాకినాడలో రెండు పూటలా తాగునీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పి 300 గజాల్లో రూ.6 లక్షలు యూనిట్ నిర్ణయించడం దారుణమన్నారు. కాకినాడలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఉన్నా ఒక పైవంతెన కూడా ఈ ప్రభుత్వ హయాంలో నిర్మించలేదన్నారు. ఏటిమొగ మీదుగా బైపాస్ రోడ్డు ఏమయ్యిందని ప్రశ్నించారు. కాకినాడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని సీఎం చంద్రబాబును బంగాళాఖాతంలో కలిపేయాలన్నారు. కాకినాడలో 82 శాతం మంది విద్యావంతులు ఉన్నారని, వీరంతా ఈనెల 29న జరగనున్న ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. కాకినాడ నగర ఎమ్మెల్యే కొండబాబు కాదని.. కబ్జాల కొండబాబు అని అన్నారు. ఏటిమొగలో 50 ఎకరాలు కబ్జా చేసినా సీఎం చంద్రబాబు చూస్తూ ఊరుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే అన్న ఆగడాలకు అంతులేకుండా పోతోందన్నారు. చివరకు శ్మశాన వాటికలను కూడా కబ్జా చేస్తున్నారని అన్నారు. నంద్యాల, కాకినాడ నుంచే మార్పునకు నాంది పలకాలన్నారు. ఏడాది తరువాత కురుక్షేత్ర మహాసంగ్రామం జరుగుతుందని, వైకాపా అధికారంలోకి వస్తుందని, కాకినాడను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. నంద్యాల్లో నడిరోడ్డుపై కత్తులతో వీరంగం చేసినా, తుపాకీ పేల్చిన వారిపై కేసులు లేవన్నారు. వైకాపా నేతలపై మాత్రం కేసులు మోపుతున్నారని ఆక్షేపించారు. రైళ్లను తగులబెట్టేది వీరే. . కేసులు మాత్రం వేరేవారిపై నమోదు చేశారని ఆరోపించారు. తెదేపా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని నిలదీస్తూ కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసన తెలిపినా, పాదయాత్రలు చేసినా కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. గోదావరి పుష్కరాల్లో 29 ప్రాణాలు బలిగొన్నా కేసులు లేవన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ టేపులు దొరికిపోయినా కేసులు లేవన్నారు. వైఎస్ సీఎంగా ఉండగా అమలు చేసిన సంక్షేమ పథకాల తీరు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సరిపోల్చుతూ తన ప్రసంగాన్ని సాగించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నన్ను చూసి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి) మారుతుందని తెలిపారు. అన్న క్యాంటీన్ ద్వారా సరసమైన ధరలకే ఆహార పదార్థాలు అందిస్తామన్నారు. కాకినాడలో అత్యధికంగా ఉన్న మత్స్యకార కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం పేర్కొన్నారు. తెదేపాకు ఈ వర్గం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. బోట్ల కోసం రాయితీలు ఇప్పిస్తామని ప్రకటించారు. సముద్రంలో దూర ప్రాంతానికి వెళ్లి చేపల వేట చేసేందుకు మెకనైజ్డ్ బోట్లకు రాయితీ ఇస్తామని తెలిపారు. చేపలు ఉండే ప్రాంతాలను సాంకేతిక విధానం ద్వారా ముందే తెలిపే ఏర్పాటు చేస్తామన్నారు. మత్స్యకారులకు పూర్తి భద్రతతో కూడిన జీవనాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు. చేపల మార్కెట్లను ఆధునికీకరిస్తామని తెలియజేశారు. చేపలు విక్రయించే వారికి ఐస్‌బాక్స్‌లు, ఇతర సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. కాకినాడకు సమీపంలో ఉన్న హోప్‌ఐలాండ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు జరిగే రోజున మత్స్యకారులు వేటకు వెళ్లకుండా పండుగ వాతావరణంలో అందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఏకపక్షంగా ఓట్లు వేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అరాచకవాదులు, బెట్టింగులు నిర్వహించే వారికి ఓట్లేస్తే స్మార్ట్‌సిటీ శ్మశాన సిటీ అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాలు ఓటు విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పిండాలు పెట్టుకునే స్థలాలను కూడా కొందరు కబ్జా చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆర్యవైశ్యులను బెదిరిస్తున్నట్లు తెలిసిందని చెప్పారు. తెదేపా, భాజపా తరఫున పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపించుకునేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని సీఎం కోరారు. ఎవరైనా రెబల్స్ గెలిచి మళ్లీ పార్టీలోకి వస్తామంటే తీసుకునేలది లేదన్నారు. ప్రచారంలో మంత్రులు, శాసనసభ్యులు తదితర నేతలు పాల్గొన్నారు. కాకినాడ నగరపాలక ఎన్నికల్లో రెండు రోజుల ప్రచారానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్దే ఎజెండాగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. వరస రోడ్‌షోలతో తొలిరోజు ప్రచారం నిర్వహించిన ఆయన రెండోరోజు ఉదయం కుల సంఘాలు, డ్వాక్రా సంఘాలతో సమావేశం అయ్యారు. అనంతరం మధ్యాహ్నం నుంచి మత్స్యకారులు అధికంగా ఉండే జగన్నాథపురం వంతెన వద్ద ప్రచారాన్ని సాయంత్రం అయిదు గంటలకు ప్రచార గడువు ముగియడంతో ముందే ప్రచారాన్ని ఆపివేసి హెలికాప్టర్‌లో విజయవాడ బయలుదేరి వెళ్లారు.



జగ్గంపేట మండలం రామవరం వద్ద జాతీయ రహదారిపై ఆందోళన



రామవరం వద్ద పర్యవేక్షిస్తున్న ఎస్పీ తదితరులు

క్షణక్షణం ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి) జగన్‌తో పాటు ఇతర పార్టీల ముఖ్య నేతలు విచ్చేసి ఉన్న తరుణంలో ముద్రగడ అనూహ్యంగా కిర్లంపూడి నుంచి పాదయాత్రను ప్రారంభించడంతో జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. దీంతో అప్రమత్తమైన పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన పోలీసు అదనపు బలగాలను కిర్లంపూడికి తరలించారు. పాదయాత్ర ప్రారంభించిన వెంటనే కిర్లంపూడిలో పోలీసు ఉన్నతాధికారులు ముద్రగడతో పలు దఫాలుగా చర్చించినా ఆయన దీనికి అంగీకరించకుండా పాదయాత్రతో ముందుకు కదిలారు. దీంతో పోలీసులు పరుగులు తీయాల్సి వచ్చింది. పాదయాత్ర కిర్లంపూడి నుంచి రాజుపాలెం మీదుగా వీరవరం వెళ్లే సమయంలో మార్గమధ్యంలో పోలీసులు మరో సారి ముద్రగడను అడ్డుకున్నారు. పాదయాత్ర ప్రారంభమైన విషయం తెలుసుకున్న ఆయన మద్దతుదారులు వివిధ మార్గాల్లో కిర్లంపూడికి చేరకుని యాత్రలో పాల్గొన్నారు. పెద్దాపురం, సామర్లకోట నుంచి దివిలి మీదుగా రాజుపాలెం చేరుకునే అనేక మంది ద్విచక్ర వాహనాలపై వస్తుండగా పలుచోట్ల బారికేడ్లతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పాదయాత్రకు పెద్ద సంఖ్యలో యువత తరలిరావడంతో వారిని నిలువరించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది. పాదయాత్ర రాజుపాలెం నుంచి వీరవరం మార్గంలోకి వెళ్లే సమయంలో వంతెన వద్ద బారికేడ్లతో జనాన్ని నియంత్రించారు. ఓ దశలో పోలీసులు, ముద్రగడ మద్దతుదారులకు మధ్య తోపులాట జరిగింది. ఈ సమయంలో పోలీసులు స్వల్ప లాఠీఛార్జి చేశారు. ఇలా ఆందోళనకారులను దశలవారీగా పోలీసులు నియంత్రించారు. రాజుపాలెం సబ్‌స్టేషన్ సమీపంలో ముద్రగడ యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. కాసేపటికి ఆయనతో పాటు పలువురు ఐకాసా నేతలను పోలీసు వాహనంలోకి ఎక్కించారు. వీరిని అరెస్టు చేశారా ? అదుపులోకి తీసుకున్నారా ? అన్న అంశంపై స్పష్టత లేదు. ముద్రగడను వాహన శ్రేణిని పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్తుండగా వీరవరం, రామచంద్రపురం, గోనేడు తదితర ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డంగా పలువురు అడ్డగించారు. రోడ్డుకు అడ్డంగా పలుచోట్ల టైర్లకు నిప్పుపెట్టారు. చెట్ల దుంగలను అడ్డంగా వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ, ఐకాస నేతలు మాట్లాడుతూ చట్టాన్ని గౌరవిద్దామని పేర్కొని వాహన శ్రేణి ముందుకు వెళ్లేలా చూశారు. రాత్రి 10 గంటల సమయానికి రామవరం జాతీయ రహదారి వద్దకు చేరుకున్నారు. ఎట్టకేలకు పద్మనాభంను ఎక్కడకు తరలించాలనే విషయంపై గంట పాటు తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. చివరకు కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొనగా అందుకు ఆయన అంగీకరించారు. దీంతో అర్ధరాత్రి ముద్రగడ పద్మనాభంను కిర్లంపూడి స్టేషన్‌కు తరలించారు

కిర్లంపూడి స్టేషన్‌కు ముద్రగడ

జగ్గంపేట, ప్రత్తిపాడు, అన్నవరం: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంను ఆఖరి నిమిషంలో కిర్లంపూడి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆయన తలపెట్టిన పాదయాత్రను నిలువరించి పోలీసు వాహనంపై కిర్లంపూడి మండలంలోని గ్రామాల మీదుగా రామవరం హైవేపైకి రాత్రి 10 గంటలకు తీసుకొచ్చారు. ముద్రగడను ఆయన ఇంటికి చేరుస్తున్నామని పోలీసులు చెప్పడంతో ప్రతిష్టంభన నెలకొంది. ముఖ్యమంత్రి సవాల్‌తో ఈ సమయంలో పాదయాత్రకు వచ్చానని, పోలీసుల మంచితనంతో వారి వాహనం ఎక్కానని, తనను ఏదో జైలుకు తీసుకెళ్లాలంటూ ముద్రగడ పట్టుపట్టారు. ఓఎస్డీ రవిశంకర్ ముద్రగడను పలుమార్లు ఒప్పించే ప్రయత్నం చేసినా తనను అరెస్టు చేసి జైలుకు తీసుకెళాల్సిందేనంటూ పట్టుపట్టారు. ఓఎస్డీ, ఎస్పీ విశాల్‌గున్ని తదితర ఉన్నతాధికారులు ముద్రగడ ఉన్న వాహనంలో ఉన్న కాపు నాయకులతో చర్చించారు. కిర్లంపూడి స్టేషన్‌కు తీసుకెళతామని చెప్పడంతో అంగీకరించారు. ఈ సమయంలో చాలాసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. డీఐజీ రామకృష్ణ తదితర ఉన్నతాధికారులు పరిస్థితి అదుపుతప్పకుండా చూశారు.

అతిరథులొచ్చారు..

ఆకట్టుకున్నారు



ఎన్నికల ప్రచారం ఆఖరి రోజు కాకినాడ నగరం కళకళలాడింది. వివిధ పార్టీలకు చెందిన నాయకుల ప్రచారంతో హోరెత్తిపోయింది. నగరానికి చేసింది చెబుతూ.. చేయబోయేది వివరిస్తూ ఆకట్టుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, వైకాపా అధ్యక్షుడు జగన్, ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణలు రోడ్‌షోలలో పాల్గొన్నారు.

నవరత్నాలు చెబుతూ... నగర సమస్యలు ప్రస్తావిస్తూ...

జగన్ పర్యటన సాగిందిలా...


అన్నమ్మఘాటీలో జగన్ ప్రచారసభకు హాజరైన జనం

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఆదివారం ఉదయం 11 గంటల తరువాత పాల్గొన్నారు. ముందుగా స్థానిక అన్నమ్మ ఘాటీ కూడలి నుంచి ఆయన ప్రచార పర్యటన ప్రారంభమైంది. అక్కడ్నుంచి జగన్నాథపురం వంతెన మీదుగా సినిమా రోడ్డు నుంచి వైకాపా ఎన్నికల కార్యాలయం వరకూ రోడ్‌షో సాగింది. దారిపొడవునా ప్రజలకు ఆయన అభివాదం చేస్తూ వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటల తరువాత ఎన్నికల కార్యాలయంలో ఆయన విశ్రాంతి తీసుకున్నారు. అక్కడే ఎన్నికల నిర్వహణపై పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 3 గంటల తరువాత మళ్లీ ఆయన ఎన్నికల ప్రచారాన్ని రోడ్డుషో ద్వారా ప్రారంభించారు. సినిమా రోడ్డులోని వైకాపా ఎన్నికల కార్యాలయం నుంచి ప్రారంభమైన రోడ్డుషో కల్పన కూడలి, సాంబమూర్తినగర్ వంతెన మీదుగా డెయిరీ ఫారం కూడలికి చేరుకుంది. మధ్యాహ్నం 3.50 గంటలకు అక్కడి చేరుకున్న జగన్ బహిరంగ సభలో మాట్లాడారు. ఆయన ప్రసంగం సుమారుగా 45 నిమిషాలు సాగింది.

▮ జగన్ డెయిరీఫారం కూడలి బహిరంగ సభకు వచ్చేలోపు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, వైకాపా కాకినాడ నగర నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్, కాకినాడ పార్లమెంట్ ఇన్‌ఛార్జి చలమలశెట్టి సునీల్, జక్కంపూడి విజయలక్ష్మి ప్రసంగించారు. కాకినాడలో వైకాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

▮ ఆదివారం సాయంత్రం 5 గంటల లోపు ఎన్నికల ప్రచారం ముగించాల్సి ఉండటంతో సాయంత్రం 4.35 గంటలకు జగన్ ప్రసంగాన్ని ముగించారు. ఇంకా కొంత సమయం ఉండటంతో వైకాపా అధికారంలోకి వస్తే అమలు చేసే నవరత్నాలపై ప్రజలకు వివరించారు. వీటి ద్వారా ఒనగూరే ప్రయోజనాలను తెలియజేశారు.

▮ వైకాపా అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని వేదికపై నుంచి ప్రజలకు చూపుతూ వీరిని ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. వైకాపా ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపుతూ ఆయన నలుదిశగా ప్రచారం చేశారు.


జగన్నాథపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జగన్


జగన్ సభకు వాహనాల్లో వచ్చిన ప్రజలు



సాంస్కృతిక సౌరభం: అంబేడ్కర్ భవన్‌లో స్వాగత నృత్యం


అభివాదం చేస్తూ కాకినాడ అంబేడ్కర్ భవన్‌కు వస్తున్న చంద్రబాబు


చంద్రబాబు రోడ్‌షోలో పసుపు జెండాల రెపరెపలు

సమావేశాలతో సందడి... రోడ్‌షో ఉత్సాహం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం: ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలో రెండో రోజూ సీఎం బిజీబిజీగా గడిపారు. కుల సంఘాలు, డ్వాక్రా మహిళలతో సమావేశాలు నిర్వహించారు. జగన్నాథపురం వంతెన వద్ద జరిగిన రోడ్‌షోలో పాల్గొని ప్రసంగించారు. కాకినాడను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయ నగరంగా ఎంపికయ్యేలా కృషిచేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద రూ.2 వేల కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారయ్యాయని చంద్రబాబు వివరించారు. జగన్నాథపురం వంతెన వద్ద ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబు మాట్లాడారు. నగరంలో అందరూ సంతోషంగా ఉండాలనే సంకల్పంతో ప్రతీ ఆదివారం 'ఆనంద ఆదివారం' నిర్వహించేలా ఆదేశాలిచ్చామని తెలిపారు. నగరంలో రూ.330 కోట్లతో రోడ్లు, రూ.400 కోట్లతో కాలువలు, రూ.250 కోట్లతో తాగునీటి వసతులు కల్పించనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అందరికీ సొంతింటి కల నెరవేర్చే బాధ్యత తనదన్నారు. ఇప్పటికే నగరంలో అందరికీ ఇళ్లు పథకం కింద 4,608 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సొంత జాగాలేని పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. ఆవ చెరువు, ఏడీబీ రోడ్డులో గల ఖాళీ స్థలాల్లో పట్టాలిచ్చి ఇళ్లు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాకినాడ నుంచి భోగాపురం వరకూ బీచ్ రోడ్డును నిర్మిస్తామని సీఎం వెల్లడించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా బెల్టు దుకాణాలను పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు. గత మూడేళ్లుగా మీకోసం పనిచేశానన్నారు. ఓట్లడిగే హక్కునాకే ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. నగరంలో చెత్త సమస్యను పరిష్కరించేందుకు సామర్లకోట వద్ద పదెకరాల స్థలం కేటాయించినట్లు చెప్పారు. అక్కడే చెత్తతో విద్యుత్తు తయారీ యూనిట్‌ను కూడా నెలకొల్పుతామన్నారు. పందుల సమస్యను పరిష్కరించేందుకు కాకినాడ గ్రామీణంలో ఐదెకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. కుక్కలను నియంత్రించే అవకాశం లేనందున వాటికి కు.ని. ఆపరేషన్లు చేయిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. వైకాపా పిచ్చి కుక్కలు నగరంలో చొరబడుతున్నాయని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత మీదేనంటూ చంద్రబాబు చమత్కరించారు. గతంలో భూకబ్జాలు, రౌడీయిజం, దందాలు చేసిన నాయకులు నగరపాలక సంస్థ ఎన్నికలకు సిద్ధమయ్యారని అన్నారు. వారిని ఓడించి నగరం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 48 డివిజన్లలో పోటీచేస్తోన్న తెదేపా, భాజపా కార్పొరేటర్లను గెలిపించాలని ఆయన కోరారు.

మత్స్యకారులకు అండగా ఉంటా...

మత్స్యకారులకు అండగా ఉంటానని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతీ ఎన్నికల్లోనూ మత్స్యకారులు నూటికి నూరుశాతం ఓట్లేసి ఆదరిస్తున్నారన్నారు. మత్స్యకారుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తానన్నారు. ఇటీవల కాకినాడ ప్రాంతానికి చెందిన కొందరు మత్స్యకారులు వేటకెళ్లి పారాదీప్‌కు కొట్టుకుని పోతే కలెక్టరుతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన వారిని రక్షించిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. వేటకెళ్లే బోట్లకు రాయితీపై డీజిల్‌ను అందిస్తున్నామని వివరించారు. డీప్ వాటర్ పోర్టులో వేటకెళ్లే మత్స్యకారులకు మోటారైజ్డ్ బోట్లను సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. చేపలు విక్రయించుకునేందుకు సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, ఆయా డివిజన్ల అభ్యర్థులు పాల్గొన్నారు.





అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాటలకు చప్పట్లతో హర్షం తెలియజేస్తున్న మహిళలు

ఆ మూడు పార్టీలను తరిమికొట్టండి

ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి


ప్రచారంలో పాల్గొన్న రఘువీరారెడ్డి, పళ్లంరాజు, నానాజీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తెదేపా, భాజపా, వైకాపాలను కాకినాడ ఎన్నికల్లో తరిమికొట్టాలని ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఆదివారం ఆయన ప్రచారం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయం నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా రోడ్‌షో నిర్వహించారు. 31వ డివిజన్ బ్యాంకుపేట నుంచి 24వ డివిజన్ అన్నమ్మఘాటీ ప్రాంతాల వరకు పలు డివిజన్లలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 డివిజన్లలో పోటీలో నిలిచిందన్నారు. గత పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే కాకినాడను అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. గత మూడేళ్లలో తెదేపా, భాజపా ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా కాకినాడలో ఖర్చు చేయలేదన్నారు. కాకినాడను స్మార్ట్‌సిటీగా ఎంపికచేశామని చెబుతున్న ఈ పార్టీలు ఎన్ని నిధులు ఖర్చు చేశాయో చెప్పాలన్నారు. అభివృద్ధి అంటూ కాకినాడలో జరిగితే అది కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. వైకాపా కూడా పూర్తిగా విఫలమైందన్నారు. అధికార, ప్రతిపక్షాలు ఒకటై పోయాయని ఆరోపించారు. భాజపాతో కలిసి ఈ రెండు పార్టీలు పంపకాల్లో దోస్తీ కట్టాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే కాకినాడ నగరపాలక సంస్థలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాకినాడ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రత్యేక హోదాకు కూడా మద్దతు ఇచ్చినట్లు అవుతుందన్నారు. 31వ డివిజన్ బ్యాంకు పేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడ్నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ కాకినాడలో ఆయన రోడ్‌షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ, మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు, ఏపీసీసీ బీసీ ఎల్ అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్విచక్ర వాహన ర్యాలీ



చంద్రన్న బాట: సీఎం సార్... మీ వెంటే .. అంటున్న మహిళలు

ప్రణాళికాబద్ధంగా ఆకర్షణీయ నగరాభివృద్ధి

భాజపా రాష్ట్రాధ్యక్షుడు హరిబాబు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయ నగరాల తొలి జాబితాలోనే ఎంపికచేసి, రూ.200 కోట్ల వ్యయంతో స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేసి, దానికోసం టెండర్లు పిలవడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు అన్నారు. ఎన్నికల్లో చివరిరోజు పార్టీ అభ్యర్థులు పోటీలో ఉన్న తొమ్మిది డివిజన్లలో రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కామినేని శ్రీనివాస్, పైడికొండల మాణిక్యాలరావు, భాజపా ఫ్లోర్‌లీడర్ విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొని పార్టీ నాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులను ఉత్సాహపరుస్తూ, రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కాకినాడను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడమే భాజపా లక్ష్యమన్నారు. నగరాభివృద్ధికి కాకినాడ ప్రజలు భాజపా-తెదేపా కూటమికి ఓటెయ్యాలన్నారు. అవినీతి లేని పాలన ఒక్క ఎన్‌డీఏతోనే సాధ్యమని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. రెబల్స్ బెడద ఉండదని, కచ్చితంగా మిత్రపక్షాలకు చెందినవారే గెలుస్తారని అన్నారు. మంత్రులు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు మాట్లాడుతూ ఈఎన్నికల్లో భాజపా-తెదేపా మిత్రపక్షం విజయం సాధిస్తుందని, నగరాభివృద్ధికి నూతన శకం ప్రారంభమవుతుందన్నారు.


39వ డివిజన్‌లో భాజపా రాష్ట్రాధ్యక్షుడు హరిబాబు, మంత్రులు కామినేని శ్రీనివాస్, మాణిక్యాలరావు తదితరుల ప్రచారం

బాబును చూడరా చిట్టితల్లీ...


చంద్రబాబును చిన్నారికి చూపుతున్న వృద్ధురాలు

నిజాయతీకి పట్టం కట్టండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఓటు చాలా విలువైందని... నోటుకు అమ్ముకోవద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 8, 9 డివిజన్లలో సీపీఐ తరపున పోటీచేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు, మహిళా హక్కుల కోసం పనిచేస్తున్న అభ్యర్థులు తాటిపాక కమల కుమారి, సీఎస్.నారాయణలను గెలిపించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని, అలాంటి ఓటును అధికార, ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని వాపోయారు. శవ రాజకీయలు ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదకరమన్నారు. ప్రజల మన్ననలు పొందడంలో అధికార, ప్రతిపక్షాలు విఫలమయ్యాయని, మూడో ప్రత్యామ్నాయంగా వామపక్ష అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, తోకల ప్రసాద్ పాల్గొన్నారు.


ఎనిమిదో డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ


చంద్రబాబుతో సమావేశానికి వచ్చిన కుల సంఘాల నాయకులు

హాయ్! బుజ్జీ!!

> కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
> – అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1



2


అది ఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దెవరు?



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లు ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.

గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.



మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?

రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?

కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపోండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు

చిలిపి ప్రశ్న: 'ముద్ర'

చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి

అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

బీసీలకు అన్యాయం చేయను

- కాపులు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోరారు
- ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్
- వివిధ సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



వినతిపత్రం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

కాకినాడ గ్రామీణం (సర్పవరంజంక్షన్), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగానున్న బలహీన వర్గాలకు ఎట్టి పరిస్థితుల్లోను అన్యాయం చేయను. బీసీలకు అన్యాయం చేస్తే తనకు, తెదేపాకు అన్యాయం చేసినట్లే. కాపుల రిజర్వేషన్ల అంశంలో బీసీలకు నష్టం జరగనివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. కాకినాడ గ్రామీణం అచ్చంపేటకూడలిలోని లక్ష్మిపరిణయ కల్యాణ మండపంలో వివిధ కులసంఘాల నాయకులు, మత పెద్దల సమావేశం ఆదివారం ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రూ. 2 వేల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించి విశాఖకు దీటుగా కాకినాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. ఎన్నికల హామీమేరకు కాపులకు తప్పనిసరిగా రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుంది. ఇటీవల ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో కాపు సంఘం నాయకులు తమకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదని కేవలం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మాత్రమే రిజర్వేషన్లు కావాలని కోరారు. గత ప్రభుత్వంలో 10ఏళ్లు కాపులకు ఏవిధమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదు. తెదేపా ఇచ్చిన మాట ప్రకారం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏడాదికి రూ.1000 కోట్లు రుణాలు పంపిణీ చేస్తున్నామని, వీలైనంత త్వరగా కమిషన్ నివేదిక తెప్పించుకుని కాపుల రిజర్వేషన్ ప్రక్రియ వేగవంతం చేస్తామన్నారు. ఇదేవిధంగా త్వరలోనే ఆదరణ పథకాన్ని ప్రారంభించి బీసీల జీవనప్రమాణాలు పెంచే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 9 రకాల సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని, బ్రాహ్మణ కార్పొరేషన్ దేశంలో ఆదర్శంగా నిలిచిందని, ఇతర రాష్ట్రాల వారు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక ఆర్య వైశ్యుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, వ్యాపారులంతా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనేది తన ధ్యేయమన్నారు. అదేవిధంగా ముస్లింలు, క్రిస్టియన్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతర పథకాలకు మళ్లించకుండా వారి సంక్షేమాభివృద్ధికి మాత్రమే ఖర్చు చేస్తున్నామని, ఎస్సీ యువత విదేశాల్లో చదువుకునేందుకు ఆర్థికంగా తోడ్పాటునిస్తున్నామని, నిరుద్యోగులకు ఇన్నోవా కార్లు పంపిణీచేసి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నట్లు సీఎం వివరించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మంత్రి జవహర్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, రవికిరణ్‌వర్మ, ఎంపీ తోట నరసింహం, జిల్లా పరిషత్ ఛైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, డీసీసీబీ ఛైర్మన్ వరుపుల రాజా, తెదేపా జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, నాయకులు జూపూడి ప్రభాకర్‌రావు, ఇతర నాయకులు హాజరయ్యారు. ఇదేవిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య ఆధ్వర్యంలో సభ్యులు, ఎమ్మెల్సీ షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు, కాకినాడ కాలనీల సంఘం అధ్యక్షుడు వై.డి.రామారావు ఆధ్వర్యంలో కాలనీ సంఘాల ప్రతినిధులు, గ్రంధి బాబ్జీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు, క్షత్రియులు, శెట్టిబలిజ, గౌడ, శాలివాహన, రజక, నాయిబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ తదితర బీసీ సంఘాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన డ్వాక్రా సంఘాల సభ్యులు

మహిళలను ఓట్లడిగే హక్కు నాకే ఉంది

కాకినాడ నగరం: డ్వాక్రా సంఘాలను ఓట్లేయమని అడిగే హక్కు నాకే ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేలా తాను కృషి చేశానని గుర్తుచేశారు. కాకినాడలోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం డ్వాక్రా సంఘాల సభ్యుల సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలనుద్దేసించి చంద్రబాబు మాట్లాడారు. గత కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా సంఘాలు నిర్వీర్యమయ్యాయి. మైక్రో ఫైనాన్స్ సంస్థలు అధిక వడ్డీలకు అప్పులిచ్చి సంఘాలను విచ్ఛిన్నం చేశాయి. గత పదేళ్లు తెదేపాయే అధికారంలో ఉంటే డ్వాక్రా పరిస్థితి మరింత ఉన్నత స్థాయికి వెళ్లేదని చంద్రబాబు అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోయినా సంఘాలకు పెట్టుబడి రాయితీ కింద నిధులు అందించి సాయపడుతున్నామని చెప్పారు. పేదలను ఆదుకునేందుకు చంద్రన్న బీమాను ప్రవేశపెట్టామని, కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మరణించినా, వైకల్యం సంభవించినా రూ. 5లక్షల ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు. గతంలో మహిళ వంటింటికే పరిమితమై ప్రతి ఖర్చుకు భర్తను డబ్బులడగాల్సి వచ్చేదని, తన కృషితో డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశానని, దీంతో ప్రతి ఆడపడుచుకూ ఇంట్లో గౌరవం పెరిగింది. పసుపు, కుంకుమ పేరుతో తాను అందించిన రూ.10వేలతో మహిళలకు ప్రయోజనం చేకూరినట్లు, భవిష్యత్తులో డ్వాక్రా సంఘాలకు వడ్డీనంతా చెల్లిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మిగతా విడతల పెట్టుబడి రాయితీని కూడా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మంచి పాలన కోసం తెదేపాను ఆదరించాలని సీఎం కోరారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో అభివృద్ధి జోడి తెదేపా, భాజపాలను గెలిపించాలని చంద్రబాబు మహిళలను అభ్యర్థించారు. ఈ గెలుపు తనకు మరింత బలం ఇచ్చి, మరింత అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

సీఎంకు ఘన సత్కారం

సదస్సులో సీఎం చంద్రబాబును మహిళలు ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరానికి చెందిన పద్మజ మాట్లాడుతూ తాను డ్వాక్రా సంఘంలో చేరాక ఆర్థిక స్వయం సమృద్ధి సాధించటంతోపాటు లా చదివి ప్రాక్టీస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబుతో చెప్పగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పిల్లి జ్యోతి తెదేపాలో చేరారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, మంత్రులు కళా వెంకట్రావు, నారాయణ, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, రాజమహేంద్రవరం మేయర్ పంతం రజనీశేషసాయి తదితరులు పాల్గొన్నారు.





31వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మంత్రులు పుల్లారావు, పితాని సత్యనారాయణ

ఎన్నికల్లో బాబుకు కాజా తినిపించండి

ఎమ్మెల్యే రోజా

భానుగుడిసెంటర్: ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటైనా నెరవేర్చాడా.. రుణమాఫీ చేశాడా.. ఆడపిల్ల పుడితే రూ.30 వేలు ఇస్తానన్నాడు ఇచ్చాడా.. యువతకు ఉద్యోగమన్నాడు.. రానివాళ్లకు నిరుద్యోగభృతి అంటూ కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేశాడు.. ఇవన్నీ రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటువేసి చంద్రబాబుకు దిమ్మతిరిగి బొమ్మ కనిపించేలా చేయాలని వైకాపా ఎమ్మెల్యే రోజా అన్నారు. ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకు ఆమె కాకినాడ పాతబస్టాండు ప్రాంతంలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ అభివృద్ధి జరగాలంటే ఫ్యానుకు ఓటు వేయండన్నారు. చంద్రబాబు పుణ్యమా అంటూ జీఎస్‌టీ వల్ల మత్స్యకారులు వేటకు ఉపయోగించే వలలు కొనుక్కునే పరిస్థితి లేకుండా పోయింది. 2014లో ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకపోగా మరలా నిన్న వచ్చి ఇంటింటికీ మంచి నీళ్లు, గ్యాస్ అంటూ చెబుతున్నాడు. అమ్మకు పట్టెడన్నం పెట్టలేడు కానీ... పిన్నమ్మకు పట్టుచీర కొంటానన్నట్లుంది చంద్రబాబు నాయుడు మాటలు... అంటూ రోజా ఎద్దేవా చేశారు. 2014లో ఒక్కసారి మీరు ఓటు వేసినందుకు ఇప్పటివరకు సినిమా చూపించాడు. మూడున్నర సంవత్సరాలపాటు మిమ్మల్ని మోసం చేసి అభివృద్ధి చేయకుండా ఈ రోజు కొత్త క్యాసెట్ తీసుకువచ్చి మాయాబజార్ సినిమా చూపిస్తున్నాడని విమర్శించారు. ప్రతిసారీ మోసపోతామా.. 2014లో తియ్యటి కాజా తినిపించిన మీరే మోసం చేసిన చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో కాజా తినిపించాలన్నారు. రైతుల్ని, డ్వాక్రా, కాపులను, బ్రాహ్మణులను, యువతను మోసం చేసిన బాబుకు బుద్ధిచెప్పాలన్నారు. ఫ్యాను గుర్తుకు మీరు వేసే ఓటు ఎలా ఉండాలంటే.. వడ కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాళ్లే కాకినాడ ఓటర్లు అనేలా ఉండాలని రోజా తనదైన శైలిలో పంచ్ డైలాగ్‌లు విసిరారు. డబ్బుతో ఓటర్లను కొనాలని చూస్తే నంద్యాలలో ఓటర్లు ఎలా బుద్ధి చెప్పారో కాకినాడలోనూ చూపిస్తారన్నారు. కాకినాడ వాసులు ప్రేమిస్తే ప్రాణమిస్తారని... మోసం చేస్తే తాట తీస్తారని అన్నారు. అభివృద్ధి కోసం జగన్ పరితపిస్తుంటే తనమీద తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు జైల్లో కూర్చోబెడుతున్నారన్నారు. మీ అందరి అభివృద్ధి కోసం జగన్‌కు ఓటువేసి కాకినాడలో వైకాపాను గెలిపించాలని రోజా కోరారు. రోడ్‌షోలో పాల్గొన్న ఆమె పలు వార్డులో పాదయాత్ర చేసి ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.



పాదయాత్రలో పాల్గొన్న రోజా

దళితుల సంక్షేమానికి తెదేపా కృషి

మంత్రులు పుల్లారావు, పితాని

కాకినాడ నగరం: దళితుల సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని రాష్ట్ర మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం వారు 31వ డివిజన్‌లో తెదేపా అభ్యర్థిని బంగారు సూర్యావతి తరఫున ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఎస్సీ ఉప ప్రణాళిక ద్వారా దళిత వాడలను అభివృద్ధి చేస్తోందని మంత్రులు గుర్తుచేశారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా దళిత వాడల్లో 5వేల కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లను నిర్మించామని వివరించారు. కాకినాడలో కూడా ఉప ప్రణాళిక నిధులతో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారు వివరించారు. ఈ డివిజన్‌లో కూడా ఉప ప్రణాళిక నిధులతో పలు అబివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పీతల సుజాత, డివిజన్ ఇన్‌ఛార్జిలు ఉంగుటూరు ఎమ్మెల్యే ఆంజనేయులు, డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, బత్తుల రాము తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసీటే ఇచ్చారని జగన్‌కు మాలమహానాడు ఫిర్యాదు

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో మాలలకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లపు వేణు ఆధ్వర్యంలో కార్యకర్తలు వైకాపా అధినేత జగన్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్సీలకు నాలుగు సీట్లు కేటాయించినా, మాలలకు ఒకచోటే సీటు ఇచ్చారని తెలిపారు. అది కూడా బలహీనంగా ఉన్నచోట కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ నగరపాలక సంస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆరు డివిజన్లు ఎస్సీలకు కేటాయించాల్సి ఉండగా, కేవలం నాలుగు డివిజన్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మాలలకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.


పాదయాత్రగా కిర్లంపూడికి తరలివస్తున్న కాపులు


వానపల్లిలో ప్రధాన రహదారిపై భోజనాలు చేస్తూ నిరసన


రామచంద్రపురంలో టైర్లకు నిప్పు పెట్టి నిరసన


ట్రాఫిక్‌లో నడిచి వెళుతున్న ముద్రగడ పద్మనాభం


తూర్పుగోనగూడెం జాతీయ రహదారిపై ఆందోళన


కిర్లంపూడిలో నిరసన

నైతికంగా విజయం సాధించాం

మాజీ మంత్రి ముద్రగడ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఇంటి నుంచి ఒక్కఅడుగు కూడా ముందుకు వెయ్యనివ్వమని ప్రభుత్వం ప్రకటించింది. మనం ఆరు కిలోమీటర్లు దూరం నడిచి నైతికంగా విజయం సాధించాం... నన్ను పోలీసులు అరెస్టుచేసి తీసుకెళ్తున్నారు. . మీరు ఎవరూ అడ్డుపడవద్దు అంటూ ముద్రగడ కాపుసంఘాల నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కిర్లంపూడి మండలం వీరవరం, రామచంద్రపురం, తామరాడ, గోనేడ గ్రామాలలో ముద్రగడను తరలిస్తున్న పోలీసు వాహనానికి ఆయా గ్రామాలలో పెద్దఎత్తున కాపుసంఘాల నాయకులు మహిళలు అడ్డగించి తమనాయకుడిని పాదయాత్రకు అనుమతి ఇవ్వాలంటూ పట్టుపట్టారు. వీరవరం గ్రామం వరకు వెంటవచ్చిన కాపుసంఘాల నాయకులు, అభిమానులు, అనుచరులను ఉద్దేశించి ముద్రగడ మాట్లాడుతూ మనం ఏదైనా చేసి చూపించగలం అని ప్రభుత్వానికి తెలిపేందుకే పాదయాత్రకు బయలుదేరడం జరిగిందన్నారు. ఇక కాపు సంఘాల నాయకులను ఇబ్బందిపెట్టలేనన్నారు. తనపై ఏమాత్రం గౌరవం ఉన్నా మీరంతా వెనుతిరగాలని వెంటవచ్చిన కాపుసంఘాల నాయకులకు సూచించారు. రామచంద్రపురం గ్రామంలో సుమారు గంటపాటు గ్రామస్థులు ముద్రగడ వాహానానికి అడ్డుగా కూర్చోవడంతో ముద్రగడ ఉద్దేశించి మాట్లాడారు. కాపులు సంఘటితంగా ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఇక తనను ముందుకు వెళ్లనివ్వాలని కోరారు. తామరాడలో కాపుసంఘం సభ్యులు వంతెనకు కూర్చోవడంతో ముద్రగడ కిందికి దిగి మాట్లాడారు. వంతెన దాటేసరికి గోనేడ, పాలెం, సోమరాయణింపేట గ్రామాలకు చెందిన కాపుసంఘాల నాయకులు భారీసంఖ్యలో వచ్చారు. కాగా కిర్లంపూడి- రాజుపాలెం గ్రామాల మధ్య కాపుసంఘాల కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో తోసుకుని ముందుకు వచ్చేందుకు ప్రయత్నం చేశారు. దీంతో అక్కడే ఉన్న ఎస్పీ విశాల్ గున్ని సూచనలతో పోలీసుసిబ్బంది అక్కడ ఉన్నవారిని చెదరగొట్టి వెనక్కి పంపించారు. ఈ ఘటలో కిర్లంపూడికి చెందిన 20మందిని పోలీసులు తరలించినట్లు కాపుసంఘం నాయకులు తెలిపారు.


పోలీసు అధికారులతో ముద్రగడ వాగ్వాదం

అడుగడుగునా ఉద్రిక్తత

మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటి నుంచి బయటకు వచ్చి పాదయాత్ర చేపట్టడంతో జిల్లాలోని కాపు సంఘాల నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. రోజూ తరహాలోనే మండలంలోని రాజుపాలెం గ్రామం నుంచి ఐకాస నాయకుడు గణేశుల రాంబాబు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గణేశుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సుమారు 2 వేల మంది కిర్లంపూడికి పాదయాత్రగా బయలుదేరివచ్చారు. వేలంక, సింహాద్రిపురం, బోగాపురం, బి.ప్రత్తిపాడు, ప్రత్తిపాడు, కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాల నుంచి మరో రెండువేల మంది కంచాలపై గరిటెలతో కొడుతూ నిరసనగా పాదయాత్ర చేసుకుంటూ ముద్రగడ నివాసానికి చేరుకుని బైఠాయించారు. ఈ సమయంలో ముద్రగడ పాదయాత్రకు బయలుదేరుదామంటూ పిలుపునిచ్చారు. అంతా కిర్లంపూడి-సామర్లకోట ప్రధాన రహదారిపైకి చేరుకున్నారు. కాపుఉద్యమ సిద్ధాంతకర్త నల్లా విష్ణుమూర్తి, ఐకాస కోనసీమ కన్వీనరు కలవకొలను తాతాజీ ఆధ్వర్యంలో అమలాపురం, కొత్తపేట, పి.గన్నవరం తదితర ప్రాంతాల నుంచి కాపుసంఘాల నాయకులు తరలివచ్చారు. అలాగే పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, గొల్లప్రోలు, తుని, సామర్లకోట తదితర మండలాల నుంచి పెద్దఎత్తున కాపుసంఘాల నాయకులు, యువకులు మోటారుసైకిళ్లపైన, కార్లలో చేరుకున్నారు. డీఐజీ స్థాయి అధికారిని యువకులు నెట్టివేయడంతో అక్కడ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అప్పటివరకు ముద్రగడ నివాసంవద్ద ఉన్న ఎడ్లబండ్లను భారీగా రోడ్డుపైన ఉన్న వారి మధ్య నుంచి పరుగులు పెట్టించడంతో అక్కడ ఉన్నవారు ఆందోళనతో పరుగులు తీశారు. మీడియా ప్రతినిదులపై కాపుసంఘాలకు చెందిన యువకులు చెయ్యి చేసుకున్నారు. ఒక వీడియో గ్రాఫర్‌ను కొందరు యువకులు చొక్కాచించి కెమెరా లాక్కున్నారు. మీది ఏపత్రిక, మీది ఏ చానల్ అంటూ పలువురు మీడియా ప్రతినిధులను కాపుసంఘాల యువకులు అడుగుతూ వారిని వెంబడించారు. రాజుపాలెం గ్రామం దాటేసరికి ముద్రగడ అనుచరులు కొందరిని చెదరగొట్టారు. అ విధంగా ఐదుసార్లు పోలీసులు వ్యవహరించి చివరికి వీరవరం గ్రామ సమీపంలో ముద్రగడను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముద్రగడ వాహనం రామచంద్రపురం చేరుకునేసరికి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పలుగ్రామాలకు చెందిన కాపుసంఘాల నాయకులు, మహిళలు వాహానానికి అడ్డుపడి ముందుకు కదలనివ్వలేదు. వాహానానికి ముందు రోడ్డుపై టైర్లువేసి నిప్పుపెట్టారు. దీంతో పెద్దఎత్తున మంటలు రావడంతో పోలీసులు వాటినితొలగించి, అక్కడివారిని చెదరగొట్టారు. అనంతరం వాహానాన్ని కదిలించారు.


సొమ్మసిల్లిన గుండా వెంకటరమణ, గణేశుల రాంబాబులకు వైద్యపరీక్షలు


జిల్లాఎస్పీ విశాల్ గున్నిని అడ్డుకుంటున్న మహిళలు, యువకులు.


డీఐజీ రామకృష్ణను అడ్డుకుంటూ...

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

తుని, న్యూస్‌టుడే : తుని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఏఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. బ్యాంకుకాలనీలోని వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న విద్యార్థిని సొంత గ్రామం విశాఖ జిల్లా నాతవరం మండలం కాగా, ఈనెల 23 నుంచి కనిపించడంలేదని తండ్రి రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైలుపట్టాలపై యువకుడి మృతదేహం

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజమహేంద్రవరం నేరవార్తలు: రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌లో పట్టాలపై ఓ యువకుడి మృతదేహం పడిఉండడాన్ని రైల్వే సిబ్బంది గమనించి జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఆ యువకుడు శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం రేగులపాడు గ్రామానికి చెందిన అంబటి యుగంధర్ (27)గా గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వ రైల్వే ఎస్సై ఎస్.సోమేశ్వరరావు వివరాలు తెలిపారు. అతడు డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా గత 5 ఏళ్లుగా రాజమహేంద్రవరంలోని ఓ పోటీ పరీక్షల శిక్షణ కేంద్రంలో తర్ఫీదు పొందుతూ అక్కడే చిరుద్యోగం చేస్తున్నాడు. స్థానిక జాంపేట పెద్దవీధిలో ఒక గదిలో స్నేహితులతో కలిసి అద్దెకు ఉంటున్నాడు. శనివారం రాత్రి 11.30 గంటలకు స్నేహితులకు చెప్పి బయటకు వచ్చాడు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌షెడ్ సమీపంలో పట్టాలపై అతడి మృతదేహం ఉంది. ప్రభుత్వ రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. అతడు ధరించిన టీషర్ట్‌పై కోచింగ్ సెంటరుకు చెందిన గుర్తు ఉండటంతో అక్కడ సంప్రదించగా పూర్తి వివరాలు తెలిశాయి. ఆ యువకుడు తన స్వగ్రామం వెళ్లేందుకు రైలు ఎక్కుతూ జారిపడ్డాడా? లేక పట్టాలు దాటుతూ ప్రమాదానికి గురయ్యాడా? వేరే కారణమేదైనా ఉందా అనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది. జేబులో రైలు ప్లాట్‌ఫాం టిక్కెట్ ఉంది. యుగంధర్ సున్నిత స్వభావుడని, ఉద్యోగ ప్రయత్నం ఫలించడం లేదని ఆవేదన వ్యక్తం చేసేవాడని స్నేహితులు చెబుతున్నారు. ఈ మేరకు జీఆర్పీ ఎస్సై సోమేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతిచెందిన యువకుడు

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో సోమవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
గుండె సంబంధ వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్నపిల్లలు	15
న్యూరోసర్జరీ	5	చెవి, ముక్కు, గొంతు	16
ప్లాస్టిక్ సర్జరీ	5	దంత సంబంధ సమస్యలు	17
ఛాతి, టీబీ	5ఎ	నేత్ర సంబంధ సమస్యలు	18
ఎముకలు	9	కేన్సర్	64
జనరల్ సర్జరీ	10	ఫిజియోథెరపి	65
సైకియాట్రి	10ఎ	నొప్పి నివారణ చికిత్స	66
గర్భిణులు	11ఎ	ఏఆర్‌టీ ప్రసూతి	67
స్త్రీ వ్యాధులు	11బి		

జీజీహెచ్‌లో వివిధ వైద్య సేవల మార్గ నిర్దేశానికి పర్యవేక్షణాధికారి భవంతి కింది అంతస్తులో సహాయ విభాగం ఉంది. రోగుల సహాయకులకు నామమాత్రపు ధరతో మధ్యాహ్న భోజన వసతి సుభోజనం పేరిట సర్జికల్ విభాగం వద్ద అందుబాటులో ఉంది. వార్డులు, ఇతర వైద్య సేవలందించే ప్రదేశాలలో అక్కడి సిబ్బంది లంచం కోరడం, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు 98499 03871, 0884-2302003, 0884-2302158, 0884-2302002 నెంబర్లలో సంప్రదించవచ్చు. అమర్‌నాథ్ యాత్రికుల కోసం ఇచ్చే వైద్య ధ్రువీకరణ పత్రాలను సోమవారం నుంచి శనివారం మధ్య కార్యాలయ పనివేళల్లో మంజూరు చేస్తారు.

అన్నవరం కొండపై ఉద్యోగుల సంఘ సమావేశం

హోంగార్డు వ్యవస్థను తొలగించాలని ఫిర్యాదు

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం సత్యదేవుడి సన్నిధిలోని నూతన కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం దేవస్థాన ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. అధ్యక్షుడు వైఎస్సార్ మూర్తి, కార్యదర్శి బి.శ్రీనివాస్, హాజరై పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఉద్యోగుల సంఘం తరఫున కల్యాణ మండపం నిర్మించాలని, దీనిపై సెప్టెంబరు 3న జరిగే దేవస్థాన పాలక మండలి సమావేశంలో ఆమోదం తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. దేవస్థానంపై భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హోంగార్డు వ్యవస్థను తొలగించేలా చర్యలు చేపట్టాలని దేవస్థానం, ఈవో, ఛైర్మన్‌లకు ఫిర్యాదు చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. వీరి వల్ల కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నట్లు చర్చించుకున్నారు. నాలుగో తరగతి ఉద్యోగులకు ఏకరూప దుస్తులు అందించాలన్న దానిపై కూడా నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ఉద్యోగుల సంఘం సభ్యులు ఎన్‌వీ ప్రసాద్, సీహెచ్ రామారావు, వి.సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు తెరతీశారు

ఓటర్లకు నగదు పంపిణీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రలోభాలకు తెరతీశాయి. ఓట్లను నగదుతో కొనుగోలు చేస్తూ బరితెగించారు. ఓటర్ల జాబితాను చేతపట్టి.. ఇంటింటికి వెళ్లి ఆ గృహంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో తెలుసుకుని అక్కడే ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఆదివారం ప్రచారానికి ఆఖరి రోజు అయినప్పటికీ కొందరు అభ్యర్థులు ప్రచారంలో ఉంటూనే తమ అనుయాయులకు నగదు పంపిణీ పని అప్పగించారు. ప్రధాన పార్టీల్లో ఒకరు ఓటుకు రూ.2 వేలు పంచగా, మరో పార్టీ తరఫున ఓటుకు రూ.1000 చొప్పున పంపిణీ చేశారు. కొన్ని డివిజన్లలో ఒక పార్టీ ఓటుకు రూ.1000 ఇవ్వగా, మరో పార్టీ ఓటుకు రూ.500 చొప్పున పంపిణీ చేసింది. విశేషం ఏమిటంటే ఎన్నికల శిబిరాల వద్దకు వచ్చి మరికొందరు ఓటర్లు నగదు తీసుకుంటున్నారు. దీనిని నియంత్రించడం ఎవరి తరం కావడంలేదు. ఒకపక్క కొన్ని స్వచ్ఛంద సంస్థలు, అధికారులు ఓటుకు నోటు తీసుకోవద్దని ప్రచారం చేస్తున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడంలేదు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ నగదు పంపిణీలో కొందరు అభ్యర్థుల అనుయాయులు నిమగ్నమయ్యారు. సోమవారం మరింతగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయటానికి ప్రధాన పార్టీలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఇదంతా బహిరంగా జరుగుతున్నా ఎన్నికల కోడ్ అమలు బృందాలు చేతులెత్తేశాయి. ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నారని ఏమీ చేయలేక ఎన్నికల కోడ్ ఫిర్యాదుల విభాగానికి సమాచారం అందిస్తున్నారు. కొన్ని డివిజన్లలో అయితే స్వతంత్ర అభ్యర్థులు కూడా ఓటర్లకు నగదు పంపిణీకి సిద్ధం మౌతున్నట్లు సమాచారం. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి 32 ఫిర్యాదులు వచ్చాయి. నగదు పంపిణీ చేస్తున్నారని, జెండాలు, బ్యానర్లు ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఏర్పాటు చేశారని ఫిర్యాదులు వచ్చాయి. జగన్నాథపురం ప్రాంతానికి చెందిన ఒక డివిజన్‌లో నగదు పంపిణీ చేస్తున్నారని ఫిర్యాదు రాగా.. అక్కడికి ఫ్లైయింగ్ స్క్వాడ్‌ను పంపినట్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు అధికారి, డిప్యూటీ కలెక్టర్ సీతామహాలక్ష్మి తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు బృందాలను



మరింత వేగంగా పనిచేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్కడైనా నగదు పంపిణీ, ఇతర బహుమతులు అందజేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే 0884-2376051కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుల విభాగం ఫోను నంబరు సక్రమంగా పనిచేయడం లేదని ప్రజల వాపోతున్నారు. ఇక్కడ సరైన సమాధానం ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు.

నిఘా ఏమయ్యింది...

ఒకపక్క కాకినాడ నగరాన్ని పోలీసులు చుట్టేశారు. మరో పక్క ఎన్నికల ప్రవర్తనా నియామావళి బృందాలు ఉన్నాయి. కానీ ప్రధాన పార్టీలు, కొందరు స్వతంత్ర అభ్యర్థులు ప్రలోభాల పర్వానికి పాల్పడుతున్నారు. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో ఎన్నికల కోడ్ అమలు, నగదు, మద్యం, బహుమతులు పంపిణీ నియంత్రణకు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో విభాగానికి నాలుగేసి బృందాలు పనిచేస్తున్నాయి. పోలీసులు కూడా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో డివిజన్లలో శాంతిభద్రతల పరిరక్షణకు నిఘా పెట్టారు. ఇన్ని నిఘా వ్యవస్థలు పనిచేస్తున్నా ఓటర్ల ఇంటికెళ్లి పట్టపగలు నగదు పంపిణీకి బరితెగిస్తున్నారు. పది డివిజన్లకు ఒక బృందం చొప్పున ఏర్పాటు చేశారు. వీరంతా డివిజన్లలో తిరగాలి. ఎక్కడో ఫిర్యాదు వస్తే చూద్దాంలే అని నిరక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రలోభాలకు గురి చేస్తే ఫిర్యాదు చేయండి

ఫ్లైయింగ్ స్క్వాడ్ వివరాలు

అధికారి పేరు	ఫోను నంబరు	పరిధిలోకి వచ్చే డివిజన్లు
కె.అచ్యుతరామరెడ్డి	9849002225	1 నుంచి 13
ఎస్.జయరాజు	9948049595	14 నుంచి 30
సీహెచ్.గౌరీశంకరరావు	9394058696	31-41, 43-47, 49-50

స్టాటిక్ సర్వైవల్ బృందం వివరాలు

టీఎస్ఆర్‌కే మారుతీరావు	9100121150	1 నుంచి 13
వి.పాపారావు	9494009612	14 నుంచి 30
ఏ.భీమరాజు	9502009888	31-41, 43-47, 49-50

ప్రతిభకు పట్టం.. జాతీయ ఉపకార వేతనం

- ఎన్ఎంఎంఎస్ ప్రకటన వచ్చేసింది
- 8వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకం

న్యూస్‌టుడే, పామర్రు

పామర్రు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివిన గోసంగి నవీనా, పల్ని బెన్నీలు ఇద్దరూ పేద కుటుంబానికి చెందిన వారే. విద్యలో చురుగ్గా ఉంటారు. ప్రోత్సాహం ఉంటే ఇంకా బాగా రాణించగలమనే నమ్మకం వారికుంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఎంఎంఎస్‌కు (జాతీయ ప్రతిభా పురస్కారం) సంబంధించిన ప్రకటన వచ్చింది. అందుకు సంబంధించిన ప్రవేశ పరీక్షకు పట్టుదలగా కృషి చేశారు. ఉపాధ్యాయుడు రాజశేఖర్ వారికి తగిన శిక్షణ ఇచ్చారు. దానితో ప్రవేశపరీక్ష బాగా రాసి ఉపకార వేతనానికి ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలో ఆరేసి వేల రూపాయలు చొప్పున జమ చేసింది. దానితో వారు మరింత ఉత్సాహంతో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి బాలబాలికలెందరో ఉన్నారు. అలాంటి ప్రతిభావంతుల కోసమే కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాన్ని అమలు చేస్తోంది. ఇందుకు 8వ తరగతి విద్యార్థులనే ఎంపిక చేస్తున్నారు. ప్రతిభకు పట్టం కడతాం రా.. రమ్మని ప్రోత్సహిస్తున్నారు.

ఇదీ పథకం.. కష్టపడి చదివే విద్యార్థులు. . చదువులో ముందుండే వారికి వెన్నుదన్నుగా ఉండాలని, అందులోనూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి.. ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఊతమివ్వాలని కేంద్ర ప్రభుత్వం 2008-09 నుంచి జాతీయ ప్రతిభా ఉపకార వేతనం (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఇదీ జిల్లా ప్రగతి.. గత ఎనిమిదేళ్లలో జిల్లాలో 3,148 మంది విద్యార్థులు ఈ పథకం వల్ల ప్రయోజనం పొందారు. ఏటా క్రమం తప్పకుండా కనీసం 400 మంది వరకూ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపి ఉపకార వేతనానికి ఎంపికవుతున్నారు. వీరంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే...

ఎవరు అర్హులు.. ఈ పథకం కింద ఎంపిక కావడానికి ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్ విద్యాసంస్థల్లో ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతుండాలి. వసతి గృహంలో లేని ఆదర్శ పాఠశాలల విద్యార్థులు కూడా అర్హులే. వారి చదువు ఇప్పటి వరకూ మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లోనే సాగాలి. అలాగే వారు ఏడో తరగతిలో ఎస్సీ, ఎస్టీలు 50 శాతం పైగా, బీసీ, ఓసీలు 55 శాతం పైగా మార్కులు తెచ్చుకుని ఉండాలి. ఆ మార్కుల ధ్రువపత్రాన్ని ప్రస్తుతం దరఖాస్తుతో జత చేయాలి. ఇలాంటి వారు మాత్రమే ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులు. పరీక్షలో ఎంపికైన వారికే ఉపకార వేతనాలు అందుతాయి.

ఎంత ఇస్తారు?.. అర్హత పరీక్షలో సాధించిన మార్కుల ప్రతిభ ఆధారంగా ఎంపికలు ఖరారవుతాయి. ఎంపికైన వారికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకూ నాలుగేళ్లూ వరుసగా ఆరు వేల రూపాయలు చొప్పున అందిస్తారు. అయితే వారు భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదవాలి. లేకుంటే వారి ఉపకార వేతనం నిలిచిపోతుంది.

పరీక్ష ఇలా ఉంటుంది.

. అర్హత పరీక్ష మొత్తం 180 మార్కులకు ఉంటుంది. ఇందులో 90 మార్కులు మానసిక సామర్థ్యాన్ని పరీక్షించే (రీజనింగ్) ప్రశ్నలుంటాయి. మిగిలిన 90 మార్కులకు సాంఘిక, సామాన్య శాస్త్రాలు, గణితం, అంశాలు ఉంటాయి. ఇందులో జనరల్, బీసీ విభాగం వారు అయితే 40 శాతం, ఎస్సీ, ఎస్టీలు 25 శాతం మార్కులు తెచ్చుకుంటేనే ఎంపికకు అర్హత సాధిస్తారు. తదుపరి ప్రతిభావంతులను ఉపకార వేతనాలకు ఎంపిక చేస్తారు.

పరీక్ష ఎపుడు?.. ఈ అర్హత పరీక్ష సాధారణంగా ప్రతి ఏటా నవంబరులోనే నిర్వహిస్తారు. ఈ ఏడాది నవంబరు 5వ తేదీ ఆదివారం అన్ని విద్యాశాఖ డివిజన్ల కేంద్రాల్లోనూ జరుగుతుంది.

దరఖాస్తులు ఇలా.. రెండేళ్ల నుంచి దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్లోనే దాఖలు చేయాలని నిబంధన పెట్టారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకారంతో వీటిని సమర్పించుకోవచ్చు. సెప్టెంబరు 18వ తేదీలోగా ఆన్‌లైన్లోనే పెట్టాలి. ప్రధానోపాధ్యాయులు నామినల్ రోల్స్‌ను కూడా ఆన్‌లైన్లోనే తీసుకుని సెప్టెంబరు 20వ తేదీలోగా డీఈవో కార్యాలయానికి అందించాలి.

పరీక్ష రుసుము.. జనరల్, బీసీ వర్గాల విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులకు రూ.50 చెల్లించాలి.

పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు.. ఈ ప్రతిభా పురస్కారానికి తమ విద్యార్థులు ఎక్కువ మంది ఎంపిక కావడానికి ఆయా ఉన్నత పాఠశాలల్లో ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల ముగిసిన అనంతరం ఒక గంట సమయాన్ని ఈ విషయమై విద్యార్థులకు కేటాయిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఒక్కొక్కరే బాధ్యత తీసుకుంటుంటే మరి కొన్ని చోట్ల బృందంగా ఏర్పడి శిక్షణ ఇస్తున్నారు.

ఇది చాలా మంచి పథకం..



ప్రతిభావంతులకు ఇది చాలా మంచి పథకం. నేను నరసాపురపేటలో పనిచేసేటపుడు ఈ ఉపకార వేతనానికి ఎంపిక చేయడానికి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టాను. ప్రతి ఏటా ఈ పాఠశాల నుంచి కనీసం 8 మందికి తక్కువ కాకుండా ఎంపికవుతూ వస్తున్నారు. ఇప్పటికి 50 మంది తన వద్ద శిక్షణ పొందిన వారు ఎంపికయ్యారు. ఇప్పుడు కె.గంగవరం మండలం సుందరపల్లి ఉన్నత పాఠశాలకు వచ్చాను. ఇక్కడ కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఎక్కువ మంది ఈ మంచి పథకంలో లబ్ధిపొందేందుకు కృషి చేస్తాను.

- ఖండవిల్లి విజయకుమార్, ఉపాధ్యాయుడు, సుందరపల్లి

ప్రతిభ

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the



Writer:
V. Padma Priya
Senior Teacher

polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle = $\frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle = $\frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle = 12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- ★ మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ★ ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ★ ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ★ ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- ✪ దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- ✪ వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- ✪ 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	



సిద్ధివినాయకస్వామిని దర్శించుకోవడానికి బారులుదీరిన భక్తులు (అంతరచిత్రం) స్వామివారికి గరికతో దుర్వార్చన

ఏకదంతా.. గజాననా

సిద్ధివినాయకస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి, న్యూస్‌టుడే : ఏకదంతుడి చవితి ఉత్సవాలు అయినవిల్లి సిద్ధి వినాయక స్వామివారి ఆలయంలో వైభవంగా జరుగుతున్నాయి. అత్యంత భక్తి శ్రద్ధలతో సిద్ధివినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఓ వైపు వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మరోవైపు ఆధ్మాత్మిక ప్రసంగాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ చవితి నవరాత్రుల్లో మూడో రోజైన ఆదివారం సిద్ధివినాయకుడి ఆలయంలో సందడి నెలకొంది. స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం, గణపతికి అంత్యంత ప్రీతికరమైన గరికతో లక్ష దుర్వార్చన పూజలు జరిగాయి. ఆదివారం సెలవు దినం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు అయినవిల్లి క్షేత్రానికి తరలివచ్చి స్వామిని దర్శించుకోవడానికి బారులుదీరారు.



స్వామిని దర్శించుకుంటున్న సినీ నటుడు శుభలేఖ సుధాకర్

సిద్ధివినాయకుని సేవలో.. సినీ నటుడు శుభలేఖ సుధాకర్

అయినవిల్లి సిద్ధివినాయక స్వామివారిని సినీ నటుడు శుభలేఖ సుధాకర్ ఆదివారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఆయనకు అర్చకులు స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించారు. సిద్ధివినాయకస్వామి ఆలయ విశిష్టతను సుధాకర్‌కు వివరించారు. ఆలయ ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ స్వామి చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు.

నాణేలతో లక్ష్మీగణపతి చిత్రం

అమలాపురం పట్టణం: వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని అమలాపురానికి చెందిన స్టేట్ బ్యాంకు ఉద్యోగి ఇవటూరి రవి సుబ్రహ్మణ్యం నాణేలతో లక్ష్మీగణపతి చిత్రాన్ని తీర్చిదిద్దారు. అమలాపురం సర్వమంగళ రామలింగేశ్వర మోక్ష గణపతి ఆలయంలో తొమ్మిది రకాల విలువ గల పైసా రాగి నాణేలు, పది పైసలు, పావలాలు, అర్ధ రూపాయలు, రూపాయి, 5, 10 రూపాయలు తదితర తొమ్మిది వేలకు పైగా నాణేలతో నవరాత్రులకు ప్రతీకగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. సుమారు తొమ్మిది అడుగుల వ్యాసంతో ఈ చిత్రాన్ని డ్రాయింగ్ టీచర్ శ్రీనివాస్ రూపొందించారు. ఈ అలంకరణలో మోటమర్రి లక్ష్మీగణేష్, మల్లంపల్లి ఉమా రాజేశ్వరి, పుత్సా కృష్ణ కామేశ్వర్ సహకరించినట్లు వివరించారు.



అమలాపురంలో తొమ్మిది వేల నాణేలతో లక్ష్మీగణపతి చిత్రం

స్వచ్ఛత.. పరిశుభ్రత.. పచ్చదనం

సెప్టెంబరు 1 నుంచి జిల్లాలో స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

న్యూస్‌టుడే, పామర్రు, పిఠాపురం పట్టణం,

విద్యాలయాల్లోనే దేశ భవిష్యత్తు నిర్మితమవుతుందని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగానే స్వచ్ఛత.. పచ్చదనం కార్యక్రమం చేపట్టింది. విద్యాలయాల్లో స్వచ్ఛతను ఒక జీవన నైపుణ్యంగా మార్చాలన్న ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది.

ఇదీ లక్ష్యం

దేశాభివృద్ధి ఆరోగ్యంతోనే ముడిపడి ఉంది. పరిశుభ్రతతో ఈ కల నెరవేరుతుంది. బాధ్యతాయుతమైన పౌరుల తయారీలో విద్యాశాఖ కీలకమైన పాత్ర పోషించాలి. పరిశుభ్రత దిశగా విద్యార్థుల్లోనూ, సమాజంలోనూ, ఒక ఆచరణాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టాలి. ఆరోగ్యభారతావనిని నిర్మించాలి. దీన్ని ఆచరణలో నిజం చేయడానికి అందరూ కలిసి నడవాలి. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, పచ్చదనం నిండిన విద్యాలయాలను, గ్రామాలు రూపొందాలన్నదే ఈ పథకం లక్ష్యం.

ఏం చేస్తారు?

ప్రతి పాఠశాలలోనూ స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు నిర్వహిస్తారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి పక్షం రోజుల పాటు అంటే 15వ తేదీ వరకూ రోజూ ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆ షెడ్యూల్ వివరాలు దిగువ ఉన్నాయి. దీని వల్ల అందరిలోనూ చైతన్యం వస్తుందని అధికారులు చెబుతున్నారు.

ఇదీ స్వచ్ఛ విద్యాలయాల ప్రతిజ్ఞ

పక్షోత్సవాలు జరిగే 15 రోజులూ పాఠశాల అసెంబ్లీలో విధిగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలి. అది ఇలా ఉంది.

“నేను ప్రతి రోజూ విద్యాలయానికి పరిశుభ్రంగా వస్తాను. నా తరగతి గదిని విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నా వంతు బాధ్యతను నిర్వహిస్తాను. విద్యాలయ ఆవరణలో నాటిన మొక్కల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణ పరిరక్షణకు నా వంతు కృషి చేస్తాను. ఆహార పదార్థాలను వృథాగా పారవేయనని, ప్రతి నీటిబొట్టును సంరక్షిస్తానని, వ్యక్తిగత మరుగుదొడ్లను సక్రమంగా వినియోగిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ స్వచ్ఛ సందేశాన్ని నా కుటుంబ సభ్యులకు, ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించడం నా బాధ్యతగా భావిస్తాను”

అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తాం

జిల్లాలోని సుమారు 4,567 పాఠశాలల్లో ఈ స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్ర విద్యా పరిశోధక సంస్థ వారు రూపొందించిన కార్యక్రమానికి సంబంధించిన చైతన్య వీడియో కార్యక్రమాలు, మంచి బాణీలతో తీర్చిదిద్దిన ఆరు పాటలను సీడీలు చేసి విద్యాలయాలకు అందిస్తున్నాం. పాఠశాల అసెంబ్లీలో విధిగా ప్రతిజ్ఞ చేయించాలని ఆదేశాలు ఇచ్చాం. వీటిని బాగా నిర్వహించి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలను జయప్రదం చేయడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం.

– మేకా శేషగిరి, జిల్లా ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షా అభియాన్, కాకినాడ

రోజు వారీ కార్యక్రమాల వివరాలు ఇలా...

సెప్టెంబరు 1: స్వచ్ఛ విద్యాలయంపై మండల స్థాయిలో జడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, సముదాయ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహిస్తారు.

4న: పాఠశాల స్థాయిలో ప్రజాప్రతినిధులు, యాజమాన్య సంఘాల సభ్యులతో ఏఎన్ఎం, మహిళా సభ్యులతో అవగాహన సదస్సు, ప్రదర్శన నిర్వహించాలి.

5న: వన మహోత్సవ నిర్వహణ, మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం, నాటిన మొక్కల దత్తత కార్యక్రమం చేపట్టడం..

6న: పాఠశాలలో పాత, ఉపయోగపడని దస్త్రాలు, పాడైపోయిన ఫర్నిచర్, పనికిరాని పరికరాలు, సామగ్రి మొదలైన వాటిని పాఠశాల నుంచి తొలగించాలి..

7న: పాఠశాలను, తరగతి గదులను అలంకరణ చేసుకోవడం, పాఠశాల రికార్డులను పిల్లల పుస్తకాలకు అట్టలు వేసుకునే కార్యక్రమాన్ని చేపట్టాలి.

8న: పాఠశాల స్థాయిలో పిల్లలకు స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంపై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, వక్తృత్వం, ఆటల, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేయాలి.

11న: పాఠశాల సముదాయ స్థాయిలో, పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు పైన తెలిపిన అంశాల్లో పోటీలు నిర్వహించాలి.

12న: విద్యాలయ ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవడం, రన్నింగ్ వాటర్ సదుపాయం లేకుంటే దాతల సాయంతో ఏర్పాటు చేసుకోవడం, చేతులు శుభ్రపరిచే దినోత్సవం నిర్వహించాలి.

13న: పాఠశాల సముదాయ స్థాయిలో నిర్వహించిన వివిధ అంశాల పోటీల్లో విజేతలకు మండల కేంద్రంలో మండల స్థాయి పోటీలు నిర్వహించాలి.

14న: విద్యాలయాల్లో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాలపై ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేయడం, విద్యార్థుల తల్లిదండ్రులు, యాజమాన్య సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను అందులో పాల్గొనేలా చేయాలి.

15న: మండల స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం. ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులతో చేయించాలి.

ఈవీఎంల ర్యాండమైజేషన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థకు ఈనెల 29న నిర్వహించనున్న పోలింగ్‌లో వినియోగించే ఈవీఎంల గుర్తింపుకు ఆదివారం కలెక్టరేట్‌లో తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 196 పోలింగ్ బూత్‌లకు వినియోగించే ఈవీఎంల నంబర్లను ఆయా పార్టీల ప్రతినిధులకు అందజేశారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ నంబర్లను ర్యాండమైజేషన్ ద్వారా గుర్తించారు. ఈవివరాలను పత్రాల రూపంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. వీటిని ఈనెల 29న పోలింగ్ కేంద్రాల్లో అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో వినియోగించనున్నారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ ఆనంద్, కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీంబాషా తదితరులు పాల్గొన్నారు.